1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం సెప్టెంబర్ 17, 2024

# నేడు ప్రజాపాలన దినోత్సవం

## ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నేడు మంగళవారం హన్మకొండ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో ఉదయం 10గంటలకు రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఇందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. తొలుత అమరవీరు స్తూపం వద్ద అమరవీరులకు ఘ నంగా నివాళులర్పించినున్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనం తరం సంక్షిప్తంగా ప్రసంగిస్తారు. వరంగల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెవె న్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఖిలావరంగల్‌లోని అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ఆజాంజాహి మిల్లు గ్రౌండ్‌లో ఉదయం 10గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్క రిస్తా రు. అనంతరం జిల్లా అభివృద్ధిపై ప్రసంగిస్తారు. ములుగు జిల్లా కేం ద్రం లో ఉదయం 10గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా అభివృద్ధిపై ప్రసంగించనున్నారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కలెక్టరేట్‌లో ఉదయం 10గంటలకు విప్ జె రాంచందర్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. జనగామ జిల్లా కలెక్టరేట్‌లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా జాతీయ పతాకాన్ని విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ పొదెం వీరయ్య ఆవిష్కరించనున్నారు.



### ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలన

**వరంగల్ :** వరంగల్ పట్టణం ఓసిటీ ఎదురుగా ఐడిఓసి మైదానంలో నేడు నిర్వహించే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. సభా వేదిక వివిధ, సీటింగ్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. నేడు ఉదయం 9.45 గంటలకు ఖిలా వరంగల్ లోని అమరవీరుల స్తూపం వద్ద మంత్రి శ్రీనివాసరెడ్డి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించినున్న నేపథ్యంలో ఏర్పాట్లను, మంత్రిచే ప్రారంభించే ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రిలో ఎస్‌డిఎఫ్ బ్లడ్ బ్యాంక్ కౌంటర్ ఏర్పాట్లను, పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో డయాలసిస్ ఫెసిలిటీ సెంటర్‌ను, బల్దియా ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన జంక్షన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆర్డీఓ కృష్ణవేణి తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ములుగు :** ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. నేడు కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరగనున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకల మహెూత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. నేడు ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణం లో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని, గ్రామ పం చాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని సూచించారు.



### కార్యక్రమాల వివరాలు

ఉదయం 9.45గంటలకు కలెక్టర్ కార్యాలయానికి జిల్లా ఎస్పి చేరుకుంటారు. ఉదయం 9.50గంటలకు కార్యాలయానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ చేరుకుంటారు. ఉదయం 9.55గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేరుకుంటారు. ఉదయం 10గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు. ఉదయం 10.10గంటలకు మంత్రి ధనసరి సీతక్క గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉదయం10.15గంటలకు మంత్రి సీతక్క ప్రజా పాలన దినోత్సవం గురించి ప్రసంగిస్తారు. ఈ వేడుకలకు అధికారులు, ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు

## పారిశ్రామికవేత్తలుగా మార్చాలి

### డీఆర్డీఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య

నవతెలంగాణ - పర్వతగిరి



గ్రామీణ మహిళలను ఇందిరా మహిళా శక్తి పథకంలో పారిశ్రామి కవేత్తలుగా తీర్చిదిద్దుటకు వివోఏలు కృషి చేయాలని డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య సూచించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ క్షేత్రస్థాయి సిబ్బందికి ఇందిరా మహిళా శక్తి పథకం అమలుపై క్లస్టర్ లెవెల్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. మహిళా సంఘం సభ్యులు బ్యాంక్, స్త్రీ నిధి లేదా సామాజిక పెట్టు బడి నిధుల ద్వారా పొందిన రుణాలతో గ్రామీణ మహిళలందరినీ మహి ళా శక్తి పథకంలో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. నేటి నుండి అక్టోబర్ 1వరకు ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛత హి సేవ 2024 పక్షోత్సవాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావే శంలో ఇల్లంద పంచాయతీ సెక్రెటరీ రామారావు, వీవో ప్రతినిధులు భవాని వివోఏలు కత్తి స్రవంతి, తక్కలపల్లి శోభ, పద్మ, ఆకుల స్రవంతి రమా, జీపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 22,23న రాష్ట్ర మహాసభలు : ఏఐటీయూసీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈనెల 22, 23 తేదీలలో జరుగుతున్న ఏఐటీయూసీ (తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్) రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం శివనగర్ లోని తమ్మెర భవన్ లో మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఆటో మోటార్ రంగ సమస్యల పరిష్కారానికి 1969లో మొట్టమొదటిసారిగా ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ స్థాపించడం జరిగిందన్నారు. ఈ యూనియన్ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో విస్తరించి 2021 లో రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త ఆటో ప్రైవేట్ మోటార్ ఫెడరేషన్‌గా ఏర్పడినట్టు చెప్పారు. వారి సమస్యల కోసం అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఏఐటీయూసీది అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అన్ని సంఘాలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జేఏసీని ఏర్పాటు చేసి అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఐఏటిసి నాయకులు దండు లక్ష్మణ్, దామెర కష్ణ, గుండె బద్రి, ఎండి యాకూబ్, అక్బర్, కుమార్, సుమలత, విక్టోరియా, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని కొనసాగించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



హిందూ ముస్లింల మధ్య ఉన్న మతసామరస్యాన్ని కొనసాగించాలని 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా సోమవారం 37వ డివిజన్ గిరిప్రసాద్ నగర్ లో షబ్బీర్ ఆధ్వర్యంలో మిలన్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. అనంతరం పాయసం పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య నాయకులు బేడిద వీరన్న, సమీర్, నరేష్, శ్రీనివాస్, గణేష్, జానీ, యాకుబ్, మున్నా అక్బర్, గుర్షికర్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిమజ్జన వేడుకలు

### వేడుకలను సందర్శించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ- నర్సంపేట





మండలంలో వినాయకుడి నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం పట్టణంలో వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలు నుంచి వినాయకుడి విగ్రహాలను ఉత్సవ కమిటీలు పాకాల రోడ్డులోని దామెర చెరువు వద్ద ఊరేగింపులతో తీసుకెళ్లారు. మున్సిపాలిటీ ఆధ్వ ర్యంలో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. ప్రధాన రహదారుల నుంచి నిమజ్జనం ప్రదేశం వరకు పోలీసులు భారీ బందో బస్తు చేపట్టారు. జిల్లా కలెక్టర్ సత్య శారద సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తహసీల్దార్ రాజేష్ తదితర అధికారులు విధుల్లో పాల్గొనగా ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ రాంమూర్తి బందోబస్తు చర్యలు చేపట్టారు. మున్సిపల్ సిబ్బంది హిటాచి క్రేన్‌తో విగ్రహాలను నిమజ్జనం సహాయక చర్యలు చేపట్టారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధి పదో వా ర్డు పోచమ్మ ఆలయంలోని విగ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిపించారు. కౌన్సిలర్ నాగిశెట్టి పద్మా ప్రసాద్ ఆధ్వర్యంలో వార్డులోని పోచమ్మ యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ ఉత్సవ కమిటీ వారిచే గణేష్ నిమజ్జనం జరిగింది. వేలంలో గణేశుని లడ్డు రూ.17116లకు అమీర్ శెట్టి రాజేష్ పొందారు. ఎదరబోయిన నవీన్ కూడా లడ్డు పొందారు. లక్కీ డ్రా లో కొలువుల కార్తీక్ గెలుపొందారు. వార్డు ప్రజలందరూ తరలివచ్చి గణపయ్యను దామర చెరు వు వరకు తీసుకెళ్లి నిమజ్జనం చేయడం పట్ల కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ హర్షం తెలిపారు.

## నిమజ్జనం ప్రశాంతం : నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేసినట్టు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద జిల్లా కలెక్టర్ సత్య శారదా, బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి వినాయక నిమజ్జన వేడుకలను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియావ్యాప్తంగా 23 చెరువుల్లో నిమజ్జనం వేడుకల కోసం క్రేన్లను, అలాటే సుమారు రూ.కోటి వెచ్చించి ఏర్పాట్లు చేశారని అన్నారు.మంత్రి సహకారంతో జిడబ్ల్యూఎంసి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్, పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్‌లు నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశామని అన్నారు. రేపు సాయంత్రం వరకు సుమారు 6 వేల విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని అన్నారు. మట్టి ప్రతిమలను జీడబ్ల్యూఎంసి ద్వారా అందజేశామని భవిష్యత్తులో మట్టి విగ్రహాలు ప్రతిష్టించేలా చూస్తామని అన్నారు. నిమజ్జన అనంతరం చెరువుల్లో ఆన్న వినాయక ప్రతిమల అవశేషాలు తొలగించడం బల్దియా కు ఛాలెంజ్ లాంటిదని అన్నారు. వాటిని కూడా తొలగించడం జరుగుతుందని అన్నారు. బతుకమ్మ వేడుకలు ఉంటాయని ఈ పండుగలు పూర్తి అయిన తర్వాత యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని చెరువుల్లో పూడిక తీత చేపట్టి శుభ్రం చేస్తామన్నారు. నీటి నిల్వలు ఎక్కువగా ఉన్నందున టికే గజ ఈతగాళ్లతోపాటు డీఆర్ఎఫ్ సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లా పరిధిలో 9 ప్రధాన చెరువుల్లో నీటి నిల్వలు అధికంగా ఉన్నందున జీడబ్ల్యూఎంసి కి చెందిన డిఆర్ఎఫ్ సిబ్బందితో పాటు 59 మంది గజ ఈతగాళ్లను, ఫిషరీస్, ఇరిగేషన్, పోలీసు, రెవె న్యూ , బల్దియా అధికారుల తో పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. మంగళవారం ఉదయం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, సిఎం హెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు మహేందర్, శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## బట్టల బజార్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి మరమ్మతులు చేయాలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ నగరంలోని బట్టల బజార్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బ్రిడ్జిపై గుంతలు పడి తేలిన ఇనుప చువ్వలకు మార్కింగ్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ముక్కెర రామస్వామి మాట్లాడుతూ వరంగల్ గేటు అవతల - ఈవతలి ప్రాంతాలను కలుపుతూ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వై ఆకారం ఫ్లైఓవర్ బ్రిడ్జి అధికారులు కాంట్రాక్టర్ల స్వార్థం వల్ల నాసిరకంగా పనులు చేయడం జరిగిందని అన్నారు. కొద్ది నెలల్లోనే గుంతలు పడుతూవాహనాదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో బ్రిడ్జిపై పడిన గుంతలలో నీరు నిలిచి మరిన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపాదికన మరమ్మత్తు పనులు చేపట్టి శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రతన్ గౌడ్, రాఘవరెడ్డి, శ్యాంసుందర్, శంకర్, వైకుంఠం, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు

నవతెలంగాణ-నర్సంపేట



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న వీర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాల పిలుపు మేరకు సోమవారం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాబు హాజరై మాట్లాడుతూ నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, ప్రజలు 4వేలమంది మరణించారని తెలిపారు. ఫలితంగా తెలంగాణలో 10లక్ష ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టిందన్నారు. నాలుగు వేల గ్రామాలలో భూమి కోసం, భక్తి కోసం విముక్తి కోసం వీర తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం సాగిందన్నారు. తెలంగాణతో పాటు సమీప మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో కొంత ప్రాంతంలో కొనసాగిన పోరాటం ప్రపంచ వ్యాప్తంగా గుర్తించి అనేక దేశాలలో విముక్తి కోసం పోరాటం సాగిందని తెలిపారు. ఈ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే నిజమైన వారసులు అన్నారు. కొన్ని పార్టీలు తామే వారసులుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నాడు అనేక మంది చదువురాని నిరుపేదలతో పోరాటం చేయించిందని, దొడ్డి కొమురయ్య మొదటి అమరుడు, ఆ తర్వాత చాకలి ఐలమ్మ ఆంధ్ర మహాసభ ద్వారా పోరాటం చేపట్టారన్నారు. ఇదే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య మాట్లాడుతూ నాడు బ్రిటీషు, నిజాం, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేశారన్నారు. ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయిందని గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా సాతగిన చారిత్రక తెలంగాణ సాయిధ పోరాటాన్ని బీజేపీ దాని అనుబంధ సంఘాలు ముస్లీమ్ రాజుపై హిందువుల పోరాటంగా వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రజల నడుమ మత విద్వేషాలను రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేసుందన్నారు. ఢిల్లీలో నిర్వహిస్తున్న జీ20 అంతర్జాతీయ సదస్సులో విద్వేషాలు వద్దు అనే తీర్మాణం ప్రవేశపెట్టి దేశ ప్రధాని మోడీ ఆమోదించుకున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ మత రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, బోళ్ల సాంబయ్య, మండల నాయకులు కందికొండ రాజు, ఎండీ.ఫరిధా, రుద్రారపు లక్ష్మీ, బుర్రి ఆంజనేయులు, బేంబెలి మలహల్‌రావు, చల్ల నర్సింహారెడ్డి, మొగిలి, సంజీవరెడ్డి, అక్కపెల్లి సుధాకర్, పెండ్యాల సారయ్య, కమతం వెంకన్న, చెల్పూరి మొగిళి, వజ్జంతి విజయ, గణిపాక ఇంద్ర, బీ.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ

### హాజరు కానున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



నేడు ఉదయం 11గంటలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ, గిరిజన భవనం (అంబెద్కర్ భవన్ ఎదురుగ)లో సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరౌతున్నారని జయప్రదం చేయాలని గొడుగు వెంకట్ సీపీఐ(ఎం) మీడియా ఇన్‌చార్జి సోమవారం ప్రకటనలోకోరారు.

## ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకూడదని సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం సాగర్ డిమాండ్ చేశారు. సోమవారం గీసుకొండ మండల కేంద్రంలో బీసీడబ్ల్యూఎఫ్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, 23న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బ్రహ్మచారి, జిల్లా కమిటీ సభ్యుడు జీ ఒదెలు, బీసీడబ్ల్యూఎఫ్ మండల అధ్యక్షులు జీ రమేష్, కోశాధికారి టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట మండలం లోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు ఓగ్గుల మాధవి బావా ఒగ్గుల కొమ్మాలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి మనోధైర్యం కల్పించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నంతరం అదే గ్రామానికి చెందిన బొడ్డు సమ్మయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరబోయిన రాజు, మరియు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌హెచ్‌ఆర్‌సి గ్రేటర్ వరంగల్ కమిటీ అధికార ప్రతినిధిగా గారే జయరాజ్



నవతెలంగాణ - పర్వతగిరి

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి (ఎన్‌హెచ్‌ఆర్‌సి) గ్రేటర్ వరంగల్ కమిటీకి అధికార ప్రతినిధిగాగా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన గారే జయరాజ్‌ను నియమిస్తున్నట్లు ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య ప్రకటించారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి వరంగల్ గ్రేటర్ కమిటీ ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఆర్‌సిలో చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు గారే జయరాజ్‌ను గ్రేటర్ వరంగల్ కమిటీలోకి తీసుకున్నట్లుగా ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ బలమైన లీగల్ ప్రొసీజర్ మరియు ప్రోటోకాల్ సిస్టం కలిగిన సంస్థ ఎన్‌హెచ్‌ఆర్‌సి అని అన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ బాధితులకు అండగా నిలబడడం ఎన్‌హెచ్‌ఆర్‌సి నాయకుల లక్ష్యం అన్నారు. అవినీతిరహిత సమాజాన్ని నిర్మించడమే ఎన్‌హెచ్‌ఆర్‌సి ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా గారె జయరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధికార ప్రతినిధి గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్యకు వరంగల్ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో జిల్లా శ్రీనివాస్‌కు ప్రజా సంఘాల సన్మానం



నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన జిల్లా శ్రీనివాస్ కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాలువతో సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట జన్ను నరసయ్య,ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, పర్వతగిరి అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు, సీనియర్ దళిత నాయకులు జంగిలి భాస్కర్, బీసి సంఘాల జిల్లా నాయకులు మామిళ్ళ చెన్నయ్య, మాదిగ ఐక్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొట్ల భాస్కర్, దళిత సంఘాల నాయకులు బొట్ల కనకరాజు, చిన్నపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక దైవభక్తి ఎంతో మేలు

నవతెలంగాణ - పర్వతగిరి

ఆధ్యాత్మిక దైవభక్తి ఎంతో మేలు చేస్తుందని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ అన్నారు. వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి లో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దైవ సేవ భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు సంతోషకరమైన ఆనందాన్ని పంచడం కోసం భజన నిర్వహకులు భక్తులకు దైవం గురించి వివరించారు. దైవభజన చేయడం గ్రామానికి ప్రజలకు ఒక చైతన్యాన్ని స్ఫూర్తిదాయకమైన భావనలు కల్పిస్తూ సుఖశాంతుల వర్ధిల్లాలి మానవుని మనుగడను ఆధ్యాత్మిక భావన వైపు మళ్ళించడం సంతోషకరమని అన్నారు. ఎస్సీ కాలనీ తరపున ఆధ్యాత్మిక దైవ సేవ భజన నిర్వహకులకు చిరు సన్మానంగా పెన్నులను బహుమతిగా అందజేశారు.



## సీతారాం ఏచూరి మృతి తీరని లోటు

**నవతెలంగాణ-కమలాపూర్**



సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి మృతి తీరని లోటు అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాములు అన్నారు. మండల కేంద్రంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభను నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు రాములు, ఎంఎస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏచూరి కమ్యూనిస్టు ఉద్యమంలో తనదైనముద్ర వేసుకున్నారన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వం స్థానంలోకి వచ్చి అంచలంచలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు లత తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**నవతెలంగాణ-ఐనవోలు**



మండలంలోని నందనం గ్రామానికి చెందిన యాకారా ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సోమవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, నాయకులు బండి సంపత్‌గౌడ్, జెట్టబోయిన రాజు, పోలేపల్లె బుచ్చిరెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్‌రెడ్డి, బొమ్మెని రాకేష్‌రెడ్డి, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి అపార్ట్‌మెంట్‌లో రూ.20,116లకు లడ్డు వేలం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



సంస్కృతి అపార్ట్‌మెంట్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంపాటలో రూ.20,116లతో డాక్టర్ సునీత గౌతమ్ వరుసగా నాలుగవసారి లడ్డును గెలుచుకున్నారు. అలాగే చిన్నలడ్డు డ్రాలో పలాసపావని జీవన్ గెలుచుకోవడం జరిగింది. వారికి సంస్కృతి అపార్ట్‌మెంట్ గణేష్ కమిటీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ పెరుమళ్ళ శ్రీనివాస్‌గౌడ్, జనరల్ సెక్రెటరీ విగ్రహదాత చిట్టిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, సుంకిశాల తిరుపతిరావు, సలహాదారు మంచాల రమేష్, కోశాధికారి గందె రమేష్, వైస్‌ప్రెసిడెంట్ వెలగందుల ప్రసన్న, ఈసీ సభ్యులు గోవర్ధనం వెంకటాచారి, కర్ర అనూష, సభ్యులు పాల్గొన్నారు.

## తాత్కాలిక రోడ్డుకు మరమ్మత్తులు

**నవతెలంగాణ-నడికూడ**



మండలంలోని కంఠాత్మకూరు వాగు తాత్కాలిక రోడ్డు వరద ఉధృతికి ధ్వంసం కావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానిక కార్యదర్శి భార్గవి, కారోబార్ రమేష్ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేశారు. వరద ఉధృతికి కొట్టుకుపోయిన లోయలో మట్టి పోసి చదును చేశారు. కానీ మళ్లీ వర్షంపడితే పరిస్థితి మొదటికే వస్తుందని వరద ఉధృతికి మట్టికొట్టుకు పోకుండా సీసీఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ తాత్కాలిక రోడ్డును పటిష్టం చేసి వాహనదారులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## నిమజ్జన వేళ...108 ఏర్పాటు

**నవతెలంగాణ-శాయంపేట**



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం నిమజ్జన ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని 108 అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు మండల నోడల్ ఆఫీసర్, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ తెలిపారు. మండలంలోని పత్తిపాక-ప్రగతి సింగారం గ్రామాల మధ్య చలివాగు బ్రిడ్జి వద్ద, శాయంపేటలోని దేవుని చెరువు వద్ద 108 అందుబాటులో ఉంటుందనితెలిపారు.





## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే జీఎస్ఆర్

**నవతెలంగాణ-శాయంపేట**



సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 3,04,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుందన్నారు. సీఎంరేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మానవతా దక్పథంతో ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీదైన వైద్యచికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆసరగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్లా చక్రపాణి, చిందం రవి, మారపల్లి రవీందర్, మారపల్లి కట్టయ్య, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారీ మానేస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తాం



- ఇసుక, కంకర రవాణాదారుల నుండి పన్నులు వసూలు చేయాలి
- అంబులెన్స్ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి
- టాయిలెట్స్ పై నివేదిక ఇస్తే నిధులు మంజూరు చేస్తా
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**నవతెలంగాణ-శాయంపేట**

సూర్యానాయక్‌తండాలో గుడుంబా తయారీని నిలిపివేస్తే మిషన్‌భగీరథ, జెన్‌కోలలో కాంట్రాక్టు ఉద్యోగాలు ఇప్పించి ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీపిస్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. క్రషర్, క్వారీల నుండి తరలించే కంకర, అక్రమంగా తరలించే ఇసుక ట్రాక్టర్లు, ట్రిప్పర్ల వద్ద నుండి రూ.200 చొప్పున, బెల్టు షాపులు, ఇల్లీగల్ వ్యాపారస్తుల నుండి డబ్బులు వసూలు చేసి గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. క్రషర్ యజమానికి రూ.112 కోట్ల పెనాల్టీ నోటీసు పంపించానని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ లేని వాటిని గుర్తించి స్పెషల్ ఆఫీసర్లు నివేధిక ఇస్తే నిధులు మం జూరు చేస్తానని హామీ ఇచ్చారు. 108 అంబులెన్స్ కోసం రూ.30 లక్షలు కేటాయించానని అధికారులు సమన్వయంతో పనిచేసి నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఆదేశించారు. పెద్దకోడెపాకలో బీటీరోడ్డు అధ్వానంగా తయారైందని, బిటి రెన్యువల్ చేయాలని, కాంట్రాక్టర్‌కు నోటీసు అందజేసి, లైసెన్స్ రద్దుచేసి, 60సి కింద వేరొకరికి ఇవ్వాలని ఆదేశించారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని, బ్లీచింగ్‌పౌడర్ చల్లించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రాబోయే పండుగలను దృష్టిలోపెట్టుకొని ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో అతి త్వరలో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తానని అన్నారు. అనంతరం ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, మారిసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాల కార్మికుల నివారణకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే విడుదల చేశారు.

బాలకార్మిక వ్యవస్థను, బాల్యవివాహా లను సమూలంగా నిర్మించేందుకు అన్ని శాఖల అధి కారులు సమస్యగా కృషిచేయాలని ఎమ్మెల్యేఅన్నారు. ఈ సమావేశంలో డిడబ్ల్యుఓ రాజమణి, డిపిఓ రమాకాంత్ ఏసీపీ కిషోర్‌కుమార్, తహశీల్దార్ కల్వలసత్య నారాయణ, ఎంపీడీవో ఫణీచంద్ర, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీవో సమాధానం పట్ల ఎమ్మెల్యే అసహనం

సమీక్షా సమావేశంలో ఆర్అండ్‌బీ అధికారులు సమావేశానికి వచ్చారా అని ప్రశ్నించారు. దీనిపై ఎంపీడీవో సమాధానం ఇవ్వడంతో ఆత్మకూరు, శాయంపేట మండలాలకు కలిపి ఒకే ఏఈ ఉంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్అండ్‌బీ అధికారులు కిలోమీటర్ల ప్రతిపాదికను బట్టి రెండు మండలాలకు ఒక అధికారి ఉంటారని, ఆర్అండ్‌బి జేఈ ఏ పరిధి అవగాహన లేకపోతే ఎలా ? ఆరు నెలలుగా శాయంపేట మండలంలో పనిచేస్తున్నావని ఎంపీడీవో ఫణిచంద్రపై ఎమ్మెల్యే గండ్ర అసహనం వ్యక్తం చేశారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ట్రెంగ సభ్యులు

**నవతెలంగాణ-సుబేదారి**



రాష్ట్ర రెవెన్యూశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఖమ్మం జిల్లా క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసినట్లు ట్రెంగ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి తెలిపారు. ట్రెంగ రాష్ట్ర, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలిసి గత వారంలో తెలంగాణలో కురిసిన భారీవర్షాలకు నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం చేయుటకు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్, నాన్ గేజిటెడ్ అసోసియేషన్ సంఘం తరుపున ఒక్క రోజు మూల వేతనంను మంత్రి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా ఇచ్చుటకు నిర్ణయించుకొని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి మాట్లాడుతూ మా రెవెన్యూ నాన్-గెజిటెడ్ ఉద్యోగుల వేతనంకట్ చేసిన తర్వాత ఆ చెక్కు మా సంఘానికి అందజేసే విధంగా ట్రెజరీ అధికారులకు తమరి ద్వారా ఆదేశాలు జారీ చేయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మాకు ఆన్‌డ్యూటి సౌకర్యం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిం చా లని వినతి పత్రం ద్వారా మంత్రికి విన్నవించగా సానుకూలంగా స్పందించి వెంటనే మీ సమస్యలపై సంబంధితశాఖలకు పంపించి సత్వమే పరిష్కరి స్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లూరి కృష్ణప్రసాద్, కాసర్ల శ్రీనివాస్‌రావు, భూక్య నరసింహనాయక్, కోశాధికారిమహ్మద్ సలీంపాషా, కార్యవర్గ సభ్యులు ఎద్దు రామకృష్ణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య, జనగామ జిల్లా అధ్యక్షులు మట్టపెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-భీమదేవరపల్లి**



సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొలుగూరి రాజు అన్నారు మండలంలోని ముల్కనూర్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో సోమవారం మాట్లాడారు సీఎం, టీపీసీసీల ఆదేశానుసారం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. మండలంలో 7601 మంది రైతులకు రూ.65 కోట్ల 69 లక్షల 48, 674లు రుణమాఫీ జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి ద్వారా 177మందికి రూ.1,77,20,500లు లబ్దిచేకూరిందన్నారు. 4600 మంది లబ్ధిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందుతుందని అన్నారు. శ్రీనిధి ద్వారా రూ.5కోట్లు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.43 కోట్ల రుణాలు మహిళలకు ప్రభుత్వం అందించిందని అన్నారు. భేదాభిప్రాయం లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు ఆదరి రవీందర్, మాచర్ల సదానందం, పొన్నాల మురళి, గజ్జల సురేష్, బొల్లంపల్లి ప్రకాష్, దొంతర వేన రవీందర్, సాతూరి జేమ్స్, సాగంటి వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి ప్రవీణ్‌గౌడ్, బొమ్మిశెట్టి కొమురయ్య, సట్లమధుగౌడ్, ఎలుక పెల్లి శ్రీను పాల్గొన్నారు.

## నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన డీడబ్ల్యూఓ



**నవతెలంగాణ-శాయంపేట**

మండలంలోని పత్తిపాక-ప్రగతిసింగారం గ్రామాల మధ్య చలివాగు బ్రిడ్జి వద్ద వినాయక నిమజ్జన ప్రదేశాన్ని సోమవారం అధికారులు సందర్శించి పరిశీలించారు. డిడబ్ల్యుఓ రాజమణి, డిపిఓ రమాకాంత్, ఆర్డీవో నారాయణ, పరకాల ఏసిపి కిషోర్ కుమార్, పరకాల రూరల్ సీఐ పి.రంజిత్‌రావు, ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్, తహశీల్దార్ కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంఆర్ఐ శరత్ కుమార్ సందర్శించి పరిశీలించారు. చిన్నపిల్లలు ఆ ప్రాంతం వద్దకు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## తెలంగాణ విలీనంపై మాట్లాడే హక్కు బీజేపీకి లేదు

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**



తెలంగాణ విలీనం దినోత్సవంపై మాట్లాడే హక్కు బీజేపీకి ఎంతమాత్రం లేదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా హన్మకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి బాలసముద్రం సీపీఐ జిల్లా కార్యాలయం వరకు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో తక్కళపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లభించాయని, కానీ తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రను పాలకులు వక్రీకరిస్తున్నారని అన్నారు.సెప్టెంబర్ 17 ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈనెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందు కేనని, నైజాం వ్యతిరేక పోరాటంలో బీజేపీపాత్ర ఏమాత్రం లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు మంద సదాలక్ష్మి, అశోక్ స్టాలిన్, నాయకులు ఊటుకూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల భిక్షపతి, మోతె లింగారెడ్డి, మెట్టు శ్యాం సుందర్‌రెడ్డి, ఆరెల్లి రవి, కొట్టెపాక రవి, కామెర వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రవితేజ, వేల్పుల చరణ్, కండే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ లేదు

- ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి 64సీట్లు ఇచ్చి ప్రభుత్వ మార్పిడిని కోరుకున్నారని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే మాజీ సీఎం కేసీఆర, మాజీ మంత్రులు కేటీ.రామారావు, హరీష్‌రావు, నాయకులు కల్వకుంట్ల కవిత, సంతోష్ రావు తదితర నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడడం శోచనీయమన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో ఈ రాష్ట్రం అన్ని విధాల దోపిడికి, అణిచివేతకు పీడనకు, కుల వివక్షతకు, బంధుప్రీతి పాల్పడినందువలన ఇటీవలి ఎన్నికలలో ప్రజలు కల్వకుంట్ల పాలనను తిరస్కరించారని కల్వకుంట్ల కుటుంబం ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా అపహాస్యం చేశారో ప్రజలు బాధితులు నష్టపోయిన ఉద్యమకారులు ఇంకా మర్చి పోలేదన్నారు. నాడు ప్రజాస్వామ్యం పట్టపగలు ఖూనీ అవుతున్నదని మేధావు లు, పత్రికలు ప్రతిపక్ష నాయకులు గగ్గోలు పెట్టినప్పటికీ పాలక పక్షం నిస్సిగ్గుగా తన ఫిరాయింపుల పరంపరను కొనసాగించి ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.



ప్రతిపక్షాలను లేకుండా చేసి రాజరికపు వ్యవస్థను నిర్మాణం చేసిన కల్వకుంట్ల కుటుంబానికి ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ తీరు మారడం లేదని ప్రజలు ఆందోళన చెందు తున్నారన్నారు. ఈ సమావేశంలో ఫోరం ఫర్ బెటర్ వరంగల్ చైర్మన్ పుల్లూరు సుధాకర్, విశ్రాంత అధ్యాపకులు బొమ్మినేని పాపిరెడ్డి, గంగారపు యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక సభ్యులు ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## నేడు విశ్వకర్మ భగవానుని జయంతి

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

శ్రీమద్విరాట్ గోవిందమాంబ సామెతవీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం సృష్టికర్త విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు హసన్‌పర్తి మండల కేంద్రంలో జరుగునని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చెంగేల్లి సురేష్‌లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# అంగరంగ వైభవంగా సాగిన గణేషుడి శోభయాత్ర















**నవతెలంగాణ-హసన్‌పర్తి**

మండల వ్యాప్తంగా కొలువుదీరిన గణనాథులు సోమవారం నిమజ్జనం అయ్యాయి. గణనాథులను ప్రత్యేక వాహనాల్లో గంగమ్మ ఒడికి చేర్చారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని పెద్దచెరువు గణపతి నిమజ్జన ఘాట్ వద్ద భక్తులు గణనాథులని నిమజ్జనం చేశారు.మండలంలోని అన్ని గ్రామాలలో వినాయకుల నిమజ్జనం భక్తులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.భక్తులకు చెరువుల వద్ద నిమజ్జనం సమయంలో ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేశారు. మండలంలోని గ్రామాలలో స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు పర్యవేక్షించారు. మండల కేంద్రంలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగేళ్లపల్లి తిరుపతి, చిర్ర విజయ్ కుమార్,కనపర్తి కిరణ్,బండ చంటి రెడ్డి,వట్టే శ్రీనివాస్ రెడ్డి, తదితరులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అసౌకర్యాలు కల్గకుండా చూశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలం అనంతసాగర్ గ్రా మంలో హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి ఆధ్వర్యంలో పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంచనగిరి తిరుపతి, తంగళ్ళ పల్లి నరేష్, పున్నం చందర్, రమేష్, గణేష్, రిషి ,క్రాంతి పాల్గొన్నారు.

### ధర్మసాగర్ లో ....

**ధర్మసాగర్ :** మండల కేంద్రం లో వివిధ వినాయక పరపతి సంఘంల ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహల శోభయాత్ర పోలీసుల పహారాలు అంగరంగ వైభవంగా డీజే సౌండ్ లతో నత్య ప్రదర్శనలతో మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

### ఆత్మకూరులో...

**ఆత్మకూరు :** అంగరంగ వైభవంగా గణేష్ శోభయాత్ర సాగింది. గణపతి నవరాత్రులలో తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గణనాధులు సోమవారం గంగమ్మ వాడికి చేరుకోవడానికి భక్తుల కోలాహలంతో భజన, కీర్తనలతో ,ఆటపాటలతో గణనాధుల శోభ యాత్ర కనుమ పండుగగా కొనసాగింది. మండల వ్యాప్తంగా ఉన్న ఆయా గ్రామాల్లో నెలకొల్పిన గణేష్ ప్రమిదలు సోమవారం మండలంలోని కటాక్ష పూర్ క పెద్ద చెరువులో భక్త జనులు గంగమ్మ ఒడికి చేర్పించారు. మండలం కటాక్షపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నవరాత్రులు ఘనమైన పూజలు అందుకున్నాడు. చివరిరోజు సోమవారం లడ్డూ వేలం నిర్వహించగా..రూ.31,000 కు శిరం శెట్టి సుమన్ పవిత్ర దంపతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శ్రీనివాస్, తిరుపతి, అవినాష్, సురేష్, రమేష్, రాజు, మనీ, చందు ,బన్నీ నాగార్జున, నిఖిల్, నగేష్, నాగరాజు పాల్గొన్నారు.

**శాయంపేట :** మండల పరిధిలోని 24 గ్రామాల్లో గత తొమ్మిది రోజులుగా ఘనమైన పూజలు అందుకున్న గణనాథులు సోమవారం రాత్రి గంగమ్మ చెంతకు చేరా రు. గణేష్ మండప నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలలో మైక్ సెట్ లలో భక్తి గీతాలతో గ్రామాలలోని పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళ హారతులతో గణనాధులకు స్వాగతం పలికారు. అనంతరం గ్రామాలలోని చెరువులలో, చలివాగు బ్రిడ్జి వద్ద వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు. నిమజ్జన ప్రదేశాలలో పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు హైమాస్ లైట్స్ ఏర్పాటు చేశారు. ఎస్సై ప్రమోద్ కుమార్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులతో భద్రతా చర్యలు చేపట్టారు. తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణీచంద్ర చలివాగు బ్రిడ్జి వద్ద విధులు నిర్వహించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో ఫోన్లో సంప్రదిస్తూ పర్యవేక్షణ చేశారు.

## జాతీయస్థాయి దివ్యాంగ క్రీడాకారుడికి ఆర్థిక సాయం అందజేత



**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

తెలంగాణ పారా (దివ్యాంగుల) స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆ ధ్వర్యంలో ఈనెల 1న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించిన దివ్యాంగుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన సాదా రఘు, పలిమెల మండలం ముకునూరు గ్రామానికి చెందిన మట్టి సాగర్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. త్రో బాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. కానీ, జాతీయస్థాయికి వెళ్లే ఆర్థిక స్తోమత లేకపోవడంతో, వారి ప్రయాణ ఖర్చుల నిమిత్తం సింగరేణి భూపాలపల్లి ఏరియా క్రీడాకారులు సోమవారం జాతీయస్థాయి దివ్యాంగ క్రీడాకారులకు రూ.12 వేలు ఆర్థిక సాయం అందజేశారు. క్రీడాకారులు సాధా రఘు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామిగౌడ్‌కు అందజేశారు. జాతీయస్థాయిలో ఎంపికైన ఇద్దరు దివ్యాంగ క్రీడాకారులు రఘు, సాగర్‌లు ఈనెల 21 నుండి 23 వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ లో నిర్వహించే జాతీయస్థాయి పారా త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి క్రీడాకారుల సూపర్వైజర్ పర్శ శ్రీనివాస్, క్రీడాకారులు రమేష్, వై తిరుమల, చంద్రశేఖర్, తిరుపతి, ప్రకాష్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

### రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**నవతెలంగాణ-మల్హర్‌రావు**



మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లింలకు సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవీయ జీవితానికి బాటలు వేస్తాయనన్నారు. ప్రవక్త సన్మార్గాలను పాటిస్తూ మిలాద్-ఉన్-నబీ పండగను జరుపుకోవాలని ఆయన సూచించారు.

## 19న ఎస్‌జీఎఫ్ క్రీడల్లో క్రీడాకారుల ఎంపిక

**నవతెలంగాణ-గణపురం**

స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14,17 బాలబాలికలకు మండలస్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో ఈ నెల19న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఈవో కోడెపాక రఘుపతి తెలిపారు. 14, 17 సంవత్సరాలలోపు ఆసక్తిగల బాలబాలికలు వారి పాఠశాలల నుంచి జనన ధ్రువీకరణ పత్రాలను తీసుకొని ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలన్నారు. ఈ క్రీడల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఆయనవెంట మండల కన్వీనర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సరిత తదితరులు ఉన్నారు.

## కోల్‌బెల్ట్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం

### జిల్లా కేంద్రంలో అత్యధికంగా రూ.91,000 పలికిన లడ్డు



**నవతెలంగాణ -కోల్‌బెల్ట్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం కోల్ బెల్ట్‌లో సోమవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గణేష నిమజ్జనం కోసం కాళేశ్వరానికి బారులు తీరి తరలివెళ్లారు. ఈనెల 7న గణేష్ నవరాత్రోత్సవాలు ప్రారంభమై ఆదివారంతో ముగిశాయి. సోమవారం గణేష్ కమిటీల నాయకులు పులిహోర ప్రసాదం తయారీ, పంపకాలు, గణనాధుల శోభాయాత్ర, తరలింపు పనుల్లో నిమగ్నమయ్యారు. నవరాత్రుల్లో విశేషంగా గణపయ్య లడ్డు, కలశాలకు వేలం నిర్వహించడం ఆనవాయితీ. జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో 101 కేజీల లడ్డు రూ.91,000కు, రూ.50 వేలకు మరో లడ్డునే వేలంలో దక్కించుకున్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు

**నవతెలంగాణ-మల్హర్‌రావు**



నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు సోమవారం గంగమ్మ ఒడిలోకి, గణేశ్ విగ్రహాలను నిమజ్జనాలు నిర్వహించారు. నిమజ్జన ప్రాం తాలైన తాడిచెర్ల, మల్లారంతోపాటు పలు గ్రామాల్లో ఇటీవల కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు, కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ పరిశీ లించారు. నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మండలంలో సుమారు రెండు వందలకు పైగా వినాయక మండపాలను ఏర్పాటు చేయగా. సోమవారం వందకుపైగా విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జనం చేసే పలు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పరిశీలించారు.

## టీయూఎఫ్ జన చైతన్య యాత్రకు తరలిన ఉద్యమకారులు

**నవతెలంగాణ-మహదేవపూర్**



టీయూఎఫ్ జన చైతన్య యాత్రకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) కార్యాచరణలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలం నుంచి బారీగా ఉద్యమకారులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆయూబోద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, సీనియర్ మండల నాయకులు ఇంతి యాజ్ బేగ్, అక్రమోద్దీన్, డాక్టర్ రాజేంద్ర చారి, నలబూగ ధర్మయ్య, ముజాహీద్‌ఖాన్, రాజమౌళి,లింగాల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేలంలో లడ్డు దక్కించుకున్న హోటల్ యజమాని

**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని చెల్పూర్ గ్రామంలోని వినాయకుని సన్నిధిలో ఏర్పాటుచేసిన వేలంలో హెూటల్ యజమాని దుంప నర్సయ్య పాల్గొని లడ్డూను దక్కించుకున్నాడు. రూ.1116కు లడ్డు దక్కించుకోగా కలశంను ముప్పిడోజు రాజు దక్కించుకున్నాడు. వేలంలో లడ్డు దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు నరసయ్య తెలిపాడు.



# గంగమ్మ ఒడికి 'గణపయ్య'

- డీఎస్పీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు
- వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతం

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర బ్రిడ్జి వద్ద మధ్యాహ్నం నుండి ఆదివారం రాత్రి పోలీసుల భారీ బందోబస్తు మధ్య ప్రశాంతంగా వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత తొమ్మిది రోజులు నుండి మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మహారాష్ట్ర ఇతర జిల్లాల నుండి గణపతి విగ్రహాలను నిర్వాహకులు కాలేశ్వరం గోదావరి వద్దకు తీసుకువచ్చి నిమజ్జనం చేసే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు ఈ సంవత్సరం కూడా కొనసాగింది. చివరి రోజు గోదావరి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఉదయం నుండి ప్రజలు, నిర్వాహకులు ఆటోలు, ట్రాలీ ఆటోలు, డీసీఎంలు ట్రాక్టర్ల ద్వారా గణనాధులను భాజా భయంత్రాలతో నృత్యాలతో ఆనందోత్సవాల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు వివిధ మండపాల మధ్య లడ్డూ వేలం లాటరీ ద్వారా లడ్డు తీసుకునే కార్యక్రమం చేపట్టారు. చివరి రోజు లడ్డు తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాదేవపూర్ సీఐ, మహాదేవపూర్, కాళేశ్వరం, పలిమెల ఎస్ఐలు పవన్‌కుమార్, చక్రపాణి, థామస్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు. కాళేశ్వరం అన్నారం, మహాదేవపూర్, సూరారం, అంబటిపల్లి, రాపల్లికోట బొమ్మపూర్, ఎల్కేశ్వరం, బెగుళూరు బ్రాహ్మణపల్లి కుదురుపల్లి, ఎడపల్లి, పలుగుల గ్రామాల నిర్వాహకులు, సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### గణప సముద్రం చెరువులో...

**నవతెలంగాణ-గణపురం**

గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువులో సోమవారం గణనాథలు నిమజ్జనం అయ్యారు. తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుడు డప్పు చప్పులతో ఊరేగింపుగా గణనాథులను నిమజ్జనం చేశారు. చిట్యాల సీఐ మల్లేష్‌యాదవ్, ఎస్ఐ రేఖ అశోక్ ఏర్పాటు చేసుకున్న గణనాథులను ఘనపసముద్రం చెరువులో నిమజ్జనం చేశారు. గణపసముద్రం చెరువు ప్రాంతంలో వీధి లైట్లు ఏర్పాటు చేశారు. సింగరేణి రిస్క్ టీమ్, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. భారీ క్రేన్లు ఏర్పాటుచేసి క్యూ లైన్‌ల ద్వారా నిమజ్జనం చేయించారు.

**భారీ బందోబస్తు**

వినాయకుని నిమజ్జనం పురస్కరించుకొని సోమవారం చిట్యాల సిఐ మల్లేష్. ఎస్సై రేఖ అశోక ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండాబందోబస్తు నిర్వహించారు. సివిల్ పోలీసులు, స్పెషల్ పార్టీ, టీజీ ఎస్పీ, కేటీ పీపీ సిబ్బందితోపాటు 30మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. సీఐ మల్లేష్ పర్యవేక్షించారు.




# ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- కారల్ మార్క్స్ కాలనీలో వినాయకుడి ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-భూపాలపల్లి**

జిల్లా ప్రజలపై గణపతి ఆశీస్సులు ఉండాలని, ఆయన ఆశీస్సు లతోనే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్‌మార్క్స్ కాలనీలో శివసాయి గణేష్ మండలి, ఫ్రెండ్స్ యూత్ విగ్రహ దాత ఎర్రం అనూష సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి చివరి రోజు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గణనాథుని అనుగ్రహం ఉండాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు సఫలీకృతం అవుతున్నాయన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సాధ్యమన్నారు. అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కౌన్సిలర్ సజ్జనపు స్వామి, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, శివసాయి గణేష్ మండలి ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు పొనగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రణీత్, కమిటీ సభ్యులు కొమురవెల్లి శ్రీనివాస్, లోత్ రాకేష్, సాంబరాజు శ్రీకాంత్, ఎండి రజాక్‌తో పాటు యూత్ నాయకులు పాల్గొన్నారు.





## తమ్ముడు మృతి.. అన్నకు గుండెపోటు

### ఇద్దరి మృతితో కుటుంబంలో విషాదం

**నవతెలంగాణ-మహదేవపూర్**



మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన వెంకటే శ్వర్లు కొన్ని రోజుల క్రితం జ్వరంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెం దాడు. అతని అన్న చూడడానికి వెళ్లి తమ్ముడు మృతి తట్టుకోలేక గుం డెపోటుతో చనిపోయాడు. దీంతో వారి కుటుంబంలో విషాదం నెలకొంది. గత 30 సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం గోదావరిఖని నుండి సూరారం వచ్చి స్థానికంగా మేస్త్రి పని చేస్తూ క్రమక్రమంగా ఫారెస్ట్ డిపా ర్ట్మెంట్లో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో అతని ఆరోగ్యం క్షీణిం చడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చే ర్పించారు. ఆదివారం సాయంత్రం పరిస్థితి విషమించి మృతిచెందారు ఒకే సారి ఇద్దరన్నదమ్ములు చనిపోవడంతో వారి కుటుంబంలో విషాదం నెల కొంది. సోమవారం సూరారం గ్రామం నుండి భారీ ఎత్తున తరలివెళ్లి గోదావరిఖనిలో జరిగిన అంతక్రియలకు హాజరై కన్నీరు మున్నీరయ్యారు.

## కేఎల్పీ మేనేజర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలి

### ఐఎన్‌టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య

**నవతెలంగాణ -కోల్‌బెల్ట్**

భూపాలపల్లి ఏరియా కేఎల్‌పి (కేటికే-8 యుజి) గని మేనేజర్‌ను సింగరేణి యాజమాన్యం తక్షణమే ట్రాన్స్‌ఫర్ చేయాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా గనిని ఇష్టారీతిన నడుపుతూ మైన్‌ను మరింత నష్టాల్లోకి నెడుతున్నాడని ఆరోపించారు. పనికి పోయిన వారికి పోనట్టు, పోనివారికి పోయినట్టు యాక్టివిటీ రాపిస్తూ కేఎల్పి కార్మికులను అయోమయానికి గురి చేస్తూ బెదిరిస్తున్న మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం ఏరియా జీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఇటీవల కేఎల్‌పీలో జరిగిన గొడవకు పూర్తి బాధ్యుడు మేనేజరేనని, విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు రాజేందర్, రాజేశ్ ఠాకూర్, బొడ్డు అశోక్, వేణుగోపాల్, బ్రాంచ్ కార్యదర్శి బొర్రా రాంబాబు, సిహెచ్. రాజేష్ కేటికే-8 పిట్ సెక్రెటరీ , భేరి రాజయ్య అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ రాసకొండ శంకర్, సంగెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గూడు కూలే...గోడు మిగిలే..

### ఆర్థికంగా ఆదుకోవాలని తహసీల్దార్‌కు బాధితుల వినతి

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మండల కేంద్రమైన తాడిచెర్లలో ఆదివారం రాత్రి అనుమాల కొమురక్క బాపు దంపతులకు చెందిన పెంకుటిల్లు,ఇంటి గోడలు పాక్షికంగా కూలిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా తమను ఆర్థికంగా ఆదుకోవాలని సోమవారం బాధితులు మండల తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. తాడిచెర్ల ఓసీపీ బాంబు బ్లాస్టింగ్‌లతో ఇండ్లు, ఇంటి గోడలు నెర్రెలు భారీ ఇండ్లు కూలిపోతున్నట్లుగా బాధితులతోపాటు, గ్రామస్థులు వాపోతున్నారు. డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు సేకరించాలని పలుమార్లు జెన్కో అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఓసీపీకి డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లను, ఇంటి స్థలాలను జెన్కో కంపెనీ సేకరించి పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు భూ నిర్వాసితులు కోరుతున్నారు.



## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**నవతెలంగాణ-భూపాలపల్లి**



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్ర మాన్ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలం గాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్క రించుకొని ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకలకు మినిట్ టు మినిట్ షెడ్యూల్ త యారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం వేడుకలు నిర్వహణ జరిగేలా చూడాలని అధికారులను ఆదే శించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోదెం వీరయ్యను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంట లకు ఐడిఓసి కార్యాలయానికి హజరు కావాలని ఆదేశించారు.

**షెడ్యూల్ ఇలా...**

ఉదయం 9.50గంటలకు ఎస్పి కిరణ్ ఖరే ఐడిఓసి కార్యాలయానికి చేరుకుంటారు. ఉదయం 9.52గంటలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయానికి చేరుకుంటారు. ఉదయం 9.55 గంటలకు ముఖ్య అతిథి రాష్ట్ర అటవీ అభివృద్ధి సం స్థ ఛైర్మన్ పొదెం వీరయ్య ఐడిఓసి కార్యాలయానికి చేరుకుంటారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథి పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. త దుపరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనం తరం తెలంగాణ గీతాలాపన.10.10 గంటలకు ముఖ్య అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగి స్తారు. 10.30గంటలకు జాతీయగీతాలాపన, 10.33గంటలకు కార్యక్రమం ముగింపు ఉంటుంది.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

### ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ రామ్‌చందర్



**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ రామచందర్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ఆర్టీసీ డిపో ఆవరణలో తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 49వ ఆవిర్భావ వేడుకలు హెచ్డబ్ల్యుఎఫ్ భూపాలపల్లి ఆర్టీసీ డిపో అధ్యక్షుడు సేగ్గం సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామచందర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్డబ్ల్యుఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణికులు ఒక్కో బస్సులో 100 నుండి 120 మంది ప్రయాణిస్తున్నారని, ప్రయాణికులకు ఆర్టీసీ బస్సుల కొరత ఉండి ప్రయాణికులకు సరిపోవడం లేదన్నారు. తద్వారా ఆర్టీసీ సిబ్బందికి ప్రతిరోజు 12 నుంచి 13 గంటలు పని చేస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికి కార్మికుల శ్రమను దోచుకోవడమేనని విమర్శించారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే పార్టీస్ లో 3,000 బస్సులు వేయాలన్నారు. కార్మికుల కష్టాలను పట్టించుకోని ఎన్నికల సమయంలో ఆర్టీసీలో నూతన ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మూడు వేల ఉద్యోగాలు వేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల పొదుపు సంఘాల డబ్బులు ప్రభుత్వం వాడుకుందని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆఫీసులో ట్రేడ్ యూనియన్‌లను పునరావృతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు బీఆర్ మొగిలి, సమ్మయ్య, రవి, కష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సేవలు

**నవతెలంగాణ-మహదేవపూర్**




కాళేశ్వరం వినాయకుడి నిమజ్జనంలో మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సేవలందించారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు దశలవారీగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ట్రాఫిక్ క్లియర్ చేయడం పోలీసు వారిని చూసి నేర్చుకున్నారు. తొమ్మిది రోజులు పూ జలు అందుకున్న వినాయకుడిని నిమజ్జనం చేసే కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు సంతోషంగా ఉందని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయి

### టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు ఖ్యాతం సతీష్‌కుమార్

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**



రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు మంచి రోజులు రా బోతున్నాయని, ప్రతీ జర్నలిస్ట్ తన హక్కులను సాకారం చేసుకోబోయే తరుణం మీడియా అకాడమి చైర్మెన్ కె శ్రీని వాసరెడ్డి ద్వారా ఆసన్నమయ్యే సమయం వచ్చేసిందని టీ యూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లి అధ్యక్షుడు ఖ్యాతం సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని దేశోద్ధా రక భవన్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) స్టేట్ ఎ మర్జెన్సీ ఎక్స్టెండేడ్ ఎక్జిక్యూటివ్ కమిటిలో మీడియా అకా డమీ చైర్మెన్ శ్రీనివాసరెడ్డికి జిల్లాలో జర్నలిస్టులు ఎదు ర్కొ నే ఇళ్ళ స్థలాలు, అక్రిడేషన్,హెల్త్ కార్డుల సమస్యల గురిం చి వివరించారు. వారు సానుకూలంగా స్పందించి త్వరలో రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్‌లో 'జర్నలిస్ట్ ఆత్మీయ సమ్మే ళన కార్యక్రమం' ఏర్పాటు చేసి జర్నలిస్టుల సమస్యలకు శుభవార్త తెలియజేస్తానని చెప్పారని అన్నారు. ఆయన వెంట ప్రదాన కార్యదర్శి సామంతుల శ్యాము, తదితరులు ఉన్నారు.

## నేటి ప్రజాపాలన దినోత్సవానికి ఏర్పాట్లు : కలెక్టర్



**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో అన్నీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఉదయం 10 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం సందేశం ఇస్తారన్నారు. చివరగా జాతీయ గీతాలాపన ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో సాగాలి

**నవతెలంగాణ-లింగాలఘణపురం**

కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బీసీ రాజ్యాధికార సమితి జనగాం జిల్లా ప్రచారకార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బీసీలు ముందుకెళ్తేనే రాజ్యాధికారం వస్తుందని, పద్మశాలీ ముద్దుబిడ్డ మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఈనెల 21న శనివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓట్ల కోసమే వినియోగించుకుంటున్నారని అన్నారు. ఈనెల 21న ట్యాంక్ బండి పై జలదృశ్యం వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతున్నాయని దీనికి పెద్ద ఎత్తున ప్రజలు బడుగు బలహీన వర్గాలు తరలిరావాలని ఆయన కోరారు.

## జీఓ నెం.33ను వెంటనే రద్దు చేయాలి

**నవతెలంగాణ-పాలకుర్తి**

తెలంగాణ వైద్య విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెం.33 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ కన్వీనర్ పోశాల పవన్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పుట్టిన విద్యార్థిని, విద్యార్థులు ఇతర రాష్ట్రంలో చదివితే స్థానికత వర్తించకుండా జీవో నెంబర్ 33 ద్వారా కన్వీనర్ కోటా సీటు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు లబ్ధి చేకూర్చే కుట్ర దాగి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వైద్య విద్యార్థుల కోసం జీవో 33 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థిని విద్యార్థులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.

## మసీద్ నూతన భవన ప్రారంభం

**నవతెలంగాణ-లింగాలఘణపురం**



మండలం నెల్లుట్ల లో మీలాద్ ఉన్ నబి సందర్భంగా సోమవారం నూతనంగా పునర్‌నిర్మించిన మసీద్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పాల్గొన్నారు. పర్వదిన శుభాకాంక్షలు తెలిపి వారి కోరిక మేరకు డెడ్ బాడీ ఫ్రిజ్ కొనుగోలు కి రూ.70వేలు చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, బత్తిని అశోక్ కుమార్‌గౌడ్, లోక్కుంట్ల ప్రవీణ్, మాజీ ఎంపీపీ రాజు, మాజీ సర్పంచ్ దుసరి గణపతి, దామెరా నాగరాజు, గాడిపెల్లి శ్రీనివాస్, నీలం మోహన్, మొటే వీరాస్వామి, తీగలసిద్దుగౌడ్, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, బస్వగాని అనిల్, జెగ్గం ఆనందం, భీమా రాజు ముస్లిం మత పెద్దలు ఉన్నారు.

## మృతురాలికి నాయకుల నివాళి

**నవతెలంగాణ-లింగాలఘణపురం**



మండలంలోని నెల్లుట్లకు చెందిన కోలాటం కళాకారురాలు బండి రాములమ్మ మృతిచెందగా సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, మాజీ ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోరెడ్డిమల్లారెడ్డిలు పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గండియాదగిరి, ఉడుగుల భాగ్యమ్మ, రాహూల్,శ్రీహరి,లింగమూర్తి, కేమిడి బిక్షపతి, గుగ్గిల్ల నర్సయ్య, రజిత ఉపేందర్‌గౌడ్, బర్ల మాధవికుమార్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బాధితునికి పరామర్శ

మండలం, నెల్లుట్ల గ్రామానికి చెందిన ఏదునూరి నరేష్‌కు ఇటీవల యాక్సిడెంట్ జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉండగా సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించి, వైద్య పరమైన తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.

## జేవీవీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావు

**నవతెలంగాణ-జనగామ**



శాస్త్రప్రచార ఉద్యమంలో 36 ఏళ్లుగా అవిరల కృషిచేస్తూ మూఢనమ్మకాలు పట్ల ప్రజలను జాగతం చేస్తున్న జనగామ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస రావు రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించారు. జనగామ జిల్లాకు చెందిన శ్రీనివాసరావు ఎన్నిక జేవీవీ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రవీందర్ ,ఉమాదేవి హర్షం వ్యక్తం చేశారు. జనగామ జిల్లాలో సైన్స్‌ప్రచారంలో ముందుండి ప్రతి సంవత్సరం నిర్వహించే చేకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణ ,2020 లోజనగామ లో జరిగిన రాష్ట్ర ప్లీనమ్ విజయవంతం చేయుటలో అదేవిధంగా 2024 లో జనగామలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చేకుముకి సంబరాల విజయవంతంలో కీలకంగా పనిచేసినందుకు రాష్ట్రశాఖ గుర్తించి రాష్ట్రకార్యదర్శిగా ఎన్నిక చేసిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. శ్రీనివాసరావును జేవీవీ జిల్లా నాయకులు మల్లారెడ్డి, చంద్రశేఖర్‌రావు, కనకయ్య, లక్ష్మణ్ జీ, బాలరాజు, సత్య ప్రకాష్, శ్రీనివాస్, సత్తయ్య, శ్రీహరి, నర్సింహా రావు, శ్రీనివాసచారి తదితరులు శ్రీనివాసరావు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## భౌతికకాయానికి నేతల నివాళి

**నవతెలంగాణ-బచ్చన్నపేట**



జనగామ జిల్లా కేంద్రంలో ముత్తినేని లలితమ్మ మృతిచెందగా సోమవారం వారి భౌతికకాయానికి రాష్ట్ర పెరికకల వర్కింగ్ ప్రెసిడెంట్ వలిశెట్టి సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్ధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణను ఓదారిస్తు ధైర్యాన్ని చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, లక్కర్స్ ప్రభాకర్ వర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కష్ణమూర్తి, మల్యాల హరినాథ్, మంచాల వెంకటయ్య లెంకల కరుణాకర్, సందెల దుర్గ ప్రసాద్, కోన కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-లింగాలఘణపురం**

పార్వతి తనయుడు గణేష్ నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొంది సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని వివిధ మండపాల వద్ద మహా అన్నదానం కార్యక్రమం ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. విజన్ యూత్, గుండ్లగడ్డ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయగా మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ పాల్గొని గణేశుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రఘునాథ్‌పల్లి ఎస్ఐ నరేష్‌యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్,గాదె మహేందర్ రెడ్డి, బాషుమి యా, దుబ్బాక నాగేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీఉష రవి, నీలం యువరాజు, కూరపాటి సుధాకర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్‌గౌడ్ మహేందర్, ఉమేష్, హరీష్, సాయి శ్రీకాంత్, లక్ష్మణ్, దినేష్, ఉదయ్, హర్షవర్ధన్ జీకేఆర్ లక్ష్మణ్..విజన్ యూత్ ప్రతినిధులు చింతకింది అశోక్, సతీష్, శివ, సురేష్, అనిల్, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలం లోని మాణిక్యపురం గ్రామంలో రచ్చబండ వద్ద వినాయకుడు, కొత్త ఇండ్ల వద్ద వినాయకుడు, చౌదరపల్లి ఎల్లయ్య ఇంటి వద్ద వినాయకుని వద్ద సోమవారం మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితోపాటు , కాంగ్రెస్ మండల్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి స్వచ్ఛతాహీ సేవ-2024 కార్యక్రమం : కమిషనర్

**నవతెలంగాణ-జనగామ**



నేటి నుంచి జనగామ మున్సిపాలిటీలో స్వచ్ఛత హీ సేవ-2024 కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలో ఈ నెల 17వ తేది నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు నిర్వహించు స్వచ్ఛతాహీ సేవ-2024 కార్యక్రమాలపై మున్సిపల్ కార్యాల యంలో సోమవారం సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహీ సేవ-2024 పై ఈనెల 17వ తేదీ నుండి వచ్చేనెల 14వ తేదీ వరకు పట్టణంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ , ఇంటింటా అవగాహన, వార్డు సభ, మానవహారం సెల్ఫీ పాయింట్, స్వచ్ఛభారత్‌పై విద్యార్థులకు పోటీ పరీక్షలు, స్వచ్ఛత రన్, శుభ్రం చేయవలసినటువంటి చెత్తను వేసే ప్రాంతాలను గుర్తించడం, తదితర కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మహిపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య, మేనేజర్ జి.రాములు, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# విలీనమే జరిగింది.. విముక్తికై పోరాడుదాం..





- తెలంగాణ రైతాంగసాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం
- ఆకట్టుకున్న ప్రజానాట్య మండలి కళా రూపాలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్

**నవతెలంగాణ-జనగామ**

తెలంగాణ ప్రాంతంసెప్టెంబర్ 17న ఆంధ్ర రాష్ట్రం లో విలీనమైందే తప్ప వెట్టిచాకిరి, కౌలు, లెవి, అధిక వడ్డీ వంటి సామాజిక అణిచివేత, ఆర్థిక, రాజకీయ దోపిడీ నుండి విముక్తి కాలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా మరిగడిలో తెలంగాణ సాయుధ రైతాంగపోరాట అమరవీరుల స్తూపంను అబ్బాస్ ఆవిష్కరించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా 'శౌర్యయాత్ర' ఆదివారం జనగామ జిల్లా మరిగడి గ్రామానికి చేరుకుంది. ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో నాడు రజాకార్లు ప్రజలను ఏ విధంగా దోచుకున్నారో కండ్లకు కట్టినట్టు దృశ్యమాలికలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సంస్మరణ సభ మండల కార్యదర్శి బోడ నరేందర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా అబ్బాస్ హాజరై స్తూపాన్ని ఆవిష్కరించి, సంస్మరణ సభలో మాట్లాడారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని గుర్తు చేశారు. నాటి దోపిడీ, అణిచివేతలు నేటికీ వివిధ రూపాల్లో కొనసాగుతున్నాయన్నారు. అవిపరిష్కారమైనప్పుడే ప్రజలకు నిజమైన విముక్తి లభిస్తుందన్నారు. అందుకోసం పోరాడాలని అన్నారు. నిజాం రాజు భూస్వాములకి, జాగిర్దారులకి, జమీందారులకి వత్తాసు పలుకుతుంటే, ఈ ఆర్థిక దోపిడీని, సామాజిక అణిచివేతని భరించలేని ప్రజలు కమ్యూనిస్టుల నాయకత్వంలో భూస్వాముల అరాచకాలపై, నిజాం రాజు నిరంకుశత్వంపై బందూకులు ఎక్కుపెట్టి పోరాటం చేశారన్నారు. ఈ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అసువులుబాసారన్నారు. ఫలితంగానే భూసంస్కరణల చట్టాలు, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం, కౌలుదార్ల రక్షిత చట్టం వంటి అనేక చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు.

ఈ చట్టాలన్నీ సాయుధ పోరాట విరమణ అనంతరం కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండి సాధించినవేనని అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినమని మతోన్మాద శక్తులు హడావుడి చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ముందుకు తెచ్చిన సామాజిక అణిచివేత, ఆర్థికదోపిడి నుండి ఎక్కడ విమోచన జరిగిందో, ఎప్పుడు విమోచన జరిగిందో చూపించాలని సవాల్ చేశారు. నేటికీ భూమిలేని పేదలు కనీసం నిలువ నీడ లేక, చేయడానికి పని దొరకక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కుల దురంహంకార హత్యలు, కుల బహిష్కరణలు, సామాజిక అణిచివేత నేటికీ కొనసాగుతుందని విమర్శించారు. కొన్ని చట్టాలు వచ్చినప్పటికీ తెలం గాణ రైతాంగ సా యుధ పోరాటం ముందుకు తెచ్చిన ఎజెండాలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. ఆసమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతాంగ సాయుధపోరాట అమరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య అమరత్వం, చాకలి ఐలమ్మ వీరత్వం కాసం కృష్ణమూర్తి, జాటోత్ ఠానునాయక్ ప్రజా పోరాటాల ధీరశైలి ప్రజలను పోరాటాల వైపు నడిపించిందన్నారు. వీరే కాకుండా జనగామ ప్రాంతంలోని మరెందరో కాసం కృష్ణమూర్తి, కేసిరెడ్డి నరసింహారెడ్డి ముకుంద రెడ్డి, నల్ల నరసిం హులు, దడబోయిన నరహరి రంగసాని గోపాల్ రెడ్డి తిరు మల్‌రెడ్డి తదితర అనేకమంది పేద ప్రజల కోసం తమ ప్రా ణాలు అర్పించాలన్నారు. తెలంగాణ ప్రాంతంలోని రజాకార్ల కు పేద బడుగు బలహీన వర్గాల మధ్య జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించేందుకు కుట్రలు చేస్తుందన్నారు.ఈ కుట్రను ప్రజలు తిప్పి కొడతారు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల స్ఫూర్తితో నేటికీ కమ్యూనిస్టుల అండాతో ప్రజల అనేక ఉద్యమాలు చేస్తు న్నారన్నారు. నాడు నేడు ఎప్పటికీ కమ్యూనిస్టు పార్టీ ప్రజలపక్షాన ఉంటుందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు కాకుండా ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం నిర్వహిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్య దర్శి మోకు కనకారెడ్డి, రైతుసంఘం రాష్ట్ర నాయకులు శోభన్, పీఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కట్టానర్సింహా, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్, జోగు ప్రకాష్, సుం చు విజేందర్, బూడిద గోపి, భూక్య చందు నాయక్, మాజీ సర్పంచ్ మిట్యానాయక్, బాల్నే వెంకట మల్లయ్య, బాల్నె కిష్టయ్య, బోడ రాములు, కాసాని సిద్దులు, చామకూర రాములు,బోడ లక్ష్మయ్య, దండు శ్రీను, బండి చందు, మచ్చ నారాయణ కూరాకుల సమ్మయ్య, సంబరాజుమల్లేష్, సతయ్య బాల్నే క్రాంతి భూక్యా రాజు, బానోతు కిషన్, సాంబరాజు, సంపత్, వంగ కవీన్, బాల్నె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న కళాకారులు

అనంతరం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారులు తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో జరిగిన అనేక సన్నివేశాలను కళారూపంలో ప్రజల ముందు ఉంచేందుకు ప్రయత్నించారు. వారి కథ,వారి కళారూపాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. క్రూరుడు ఆరుట్ల రామచంద్రారెడ్డి, దొరుసానులు,దొరలు నైజాముల, క్రూరత్వం పేద ప్రజలపైన ఎలా చూపించి అత్యాచారాలు, హత్యలు దోపిడీలు ఎలా చేశారు? కళ్లకు కనపడేలా నాటకరూపంలో ప్రదర్శించారు.

## నేటి వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి









**నవతెలంగాణ-జనగామ**

నేడు జనగామ పట్టణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపుసభను జయ ప్రదం చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జో గు ప్రకాష్ పిలుపునిచ్చారు. ముగింపుసభను జ యప్రదం చేయాలని కోరుతూ పట్టణం లోని అంబే ద్కర్ నగర్, సంజయ్‌నగర్, ధర్మకంచ, నాగులకుంట, గిర్నిగడ్డ, సాయినగర్, బాణాపురం, ఏసి రెడ్డినగర్ వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తూ జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. ఈ సంద ర్భంగా జోగుప్రకాష్ మాట్లాడుతూ ముగింపు సభ మంగళవారం ఉదయం 11గంటలకు ప్రెస్టేస్ బంగ్లా నుండి ప్రజా ప్రదర్శన, 12 గంటలకు ధర్మ కొండల్‌రెడ్డి గ్రౌండ్ ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ పక్కన బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ సభ్యులుకామ్రేడ్ అమ్రారం, .రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ జిల్లా కార్య దర్శి మోకుకనకారెడ్డి, జిల్లా, పట్టణ నాయకత్వం హాజరవుతున్నట్లు తెలిపారు. భ భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికోసం అంటరానితనం పోవాలని మట్టి మనుషలను తట్టి లేపిన వీర తెలంగాణ రైతాంగ సాయుధపోరాట అమరవీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని అన్నారు.

జనగామ పట్టణంలో అన్ని రంగాల కార్మికులు ప్రజా కళాకారులు మేధావులు మరియు ప్రజలు పార్టీ సభ్యులు ప్రజాసంఘాలు అన్ని వర్గాల ప్రజలు ఈ సభను విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయ కులు గుండె మల్లేష్, రాగల్ల అంజయ్య, తాళ్లపల్లి సైదులు, గిద్దెల ఎల్లయ్య, నల్ల యాకయ్య, కొత్తపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట** : మండల కేంద్రం చౌరస్తాలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న జనగామ పట్టణంలో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ వెట్టిచారి విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాయుధ పోరాట వీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసం సీపీఐ(ఎం) పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు. ఈ బహిరంగ సభకు రాజస్థాన్ రాష్ట్రం షికార్ ఎంపీ కామ్రేడ్ అమ్రామ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఈ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య, గంగరబోయిన సమ్మయ్య , ఏళ్ల బుచ్చిరెడ్డి, ఎర్ర కనకయ్య ఎండి.పాషా ఏసుగుల రాములు, సిద్ధిరాములు, వెంకటయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి రూరల్** : దేశంలో మతోన్మాదం కార్పోరేట్ సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్మించాలని తెలంగాణరైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల బహిరంగ సభ ఈనెల 17న జనగామ జిల్లా కేంద్రంలో జరుగుతుందని ఈ బహిరంగ సభకు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు ప్రజలు మేధావులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య. జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో వారాంతపు సంతలో కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, కే.బిక్షపతి, ఎం సోమయ్య, ఎం.శ్రీకాంత్, లింగయ్య, భీమ్లా, తదితరులు పాల్గొన్నారు

**తరిగొప్పుల** : సెప్టెంబర్ 1 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పక్షోత్సవాల సందర్భంగా ముగింపు సభ కరపత్రాలు ఆవిష్కరణ మండల కేంద్రంలోని హమాలి సంఘం కార్యాలయం లో సోమవారం పంపిణీ చేశారు. పార్టీ మండల కార్యదర్శి పాండ్యాల అంజయ్య అధ్యక్షతన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని మాట్లా డారు. జనగామ పట్టణంలో అన్ని రంగాల కార్మికులు ప్రజా కళాకారులు మేధావులు, ప్రజలు పార్టీ సభ్యులు ప్రజాసంఘాలు అన్ని వర్గాల ప్రజలు ఈ సభను విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతల బుచ్చయ్య రమేష్, రాజు, యాదగిరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయం పనులను వేగంగా పూర్తి చేయాలి



**నవతెలంగాణ-పాలకుర్తి**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అధికారులను ఆదేశించా రు. సోమవారం ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయాన్ని ఝాన్సీ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పా లన అందుబాటులో ఉండే విధంగా పాలకుర్తి నుండి పాలన కొనసాగించాలని సూచించారు. 15 రోజుల్లో పనులు పూర్తయిన వెంటనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పునర్ ప్రారంభిస్తామని తెలిపారు. క్యాంపు కార్యాలయంలో సీసీ కెమెరాలతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు నిరంజన్ రెడ్డి, గుగ్గిళ్ళ ఆదినారాయణ, చక్రాల రఘు, బైరు భార్గవ్, వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు గద్దం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, జలగంకుమార్, నలమాస రమేష్‌గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, చిలువేరు కృష్ణమూర్తి, నాయకులు కమ్మగాని ఆంజనేయులు, మూల వెంకటేశ్వర్లు, పెనుగొండ రమేష్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సలీం, ఎండి నజీర్ తో పాటు నునావత్ హరిలాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ

ఇటీవల మృతిచెందిన పాలకుర్తికి చెందిన ఎండి.నసీమా, ఆరూరి సోమయ్యల కుటుంబాలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. నసీమా కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలని కుటుంబ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. మృతురాలి కుటుంబంలో ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## 18న ఉపాధి సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్**

2023 ఏప్రిల్-2024 మార్చి వరకు మండలంలోని 18 గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీపథకం పనులపై సామాజికతనిఖీ ప్రజావేదిక ఈనెల18న ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు ఏపిఓ జిల్లా ప్రేమయ్య తెలిపారు.

# అంగరంగ వైభవంగా గణనాథుల నిమజ్జనం





**నవతెలంగాణ-పాలకుర్తి**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం గణనాథుల నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని తీగారంలో చిన్నారులు ఏర్పాటు చేసుకున్న గణనాథుని చిన్నారులు నిమజ్జనం కోసం ఎలాంటి హంగులు ఆర్భాటాలు లేకుండా భక్తి శ్రద్దలతో సైకిల్ పై వినాయకుని నిమజ్జనానికి తీసుకువెళ్లారు. పాలకుర్తి తో పాటు మండలంలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనాలు జరిగాయి. వినాయక నిమజ్జనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనాల సందర్భంగా వర్ధన్నపేట ఏసీపి అంబటి నరసయ్య పర్యవేక్షణలో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, ఎం లింగారెడ్డి లు సిబ్బందితో గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బందోబస్తు నిర్వహించారు. పాలకుర్తి తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు ఆధ్వర్యంలో రెవిన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది, వైద్య సిబ్బంది నిమజ్జనాల వద్ద అందుబాటులో ఉన్నారు. విద్యుత్ సరఫరా క ఎలాంటి అవాతరాలు జరగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తమయ్యింది. చెరువుల వద్ద నిమజ్జనాల సందర్భంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ రాకేష్, ఏఎన్ఎం స్రవంతి, జేఎల్ఎం రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట** : సోమవారం వినాయకుల నిమజ్జనం కార్యక్రమాలు ఉండగా చివరి రోజు కావడంతో వినాయక మండపాల వద్ద పలు రకాల పూజలు చేసి వినాయకున్ని వేడుకొన్నారు. మండల కేంద్రంలోని నెలకు వినాయకులను సోమవారం అత్యంత వైభవంగా ఊరేగింపు చేస్తూ భజనలతో వినాయకునికి సెలవు పలికారు. ఈ సందర్భంగా పలు మండపాలలోని మండపాల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయక లడ్డూల వేలం పాట నిర్వహించారు. కొన్ని మండపాలలోని లడ్డూలను భక్తులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా భక్తులు వినాయకుని ఈ సంవత్సరం సకల సౌభాగ్యాలతో ఉండాలని కోరుకుంటూ వినాయకుని పూజించారు.మండల కేంద్రంలోని ఫస్ట్ వార్డులో నెలకొల్పిన కులకు ప్రత్యేక పూజలు ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కమిటీల సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### 1వ వార్డులో లడ్డువేలం రూ.30వేలు

మండల కేంద్రంలోని ఒకటవ వార్డులోని నెలకొల్పిన వినాయక లడ్డును 30000 వేలం పాటలలు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా హాయ్ ఆ కమిటీ నిర్ణఓమేరకు లడ్డు వేలంపాటలు దక్కించుకున్న సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సందెల మనోజ్ బాబు, పందల రాకేష్, పురాణం ఉమేష్, సాయి తేజ, పురాణం బాలు లకు అందజేశారు. బచ్చన్నపేట ఒకటవ వార్డులో ఎలకల విగ్రహం వద్ద సందెల మేఘన ఉట్టి కొట్టడంతో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక బహుమతిని అందించారు.

## అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పాల్గొన్నారు.15 వ వార్డు కాంగ్రెస్ నాయకులు, అన్నదాత బొమ్మనబోయిన వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయకునికి పూజలు చేయడం వల్ల కష్టాలు తొలగిపోతాయని, వినాయక చవితి పండగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో,ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రతి శుభకార్యం మొదలు పెట్టేటపుడు ప్రథమ పూజలు అందుకునే వినాయకుడినే పూజిస్తామన్నారు. అన్నదాన వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగాని సోమయ్య, జాటోత్ హమ్యానాయక్, బొమ్మనబోయిన కుమారియాదవ్, స్థానికులు బొమ్మనబోయిన అజయ్, ఎనగంటి శ్రీనివాస్, ఏనుగంటి రాకేష్, ప్రణీత్, శృతి, విజయ్, అభి, కార్తీక్ ,శ్రీ హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కల్వర్టు..?

### పెద్దవంగరకు రాకపోకలకు అవస్థలు

### కల్వర్టు బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలి





నవతెలంగాణ-పెద్దవంగర:

మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు నుంచి పెద్దవంగర గ్రామా నికి వెళ్లే రోడ్డు లోని కల్వర్టు దెబ్బ తిని ప్రమాదకరం గా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీటి ప్రవాహం పైనుండి వెళ్లడంతో కల్వర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వరద ఉధృతికి కల్వర్టు కోతకు గురికావడం, మరోచోట కల్వర్టు లేకపోవడంతో భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా పెద్దవంగర, ఉప్పెరగూడెం గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచి పోతున్నాయి. దీనికి తోడుగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతూ, ఆసుపత్రి పాలవుతున్నారని ప్రజలు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. కాగా గతేడాది క్రితమే పెద్దవంగర ఎక్స్ రోడ్డు నుండి ఉప్పెరగూడెం వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేశారు. కాని ఈ కల్వర్టులు దెబ్బతిన్న ప్రాంతాల్లో బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్ కాలయాపన చేస్తున్నాడు. నిత్యం వందలాది మంది ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు రాకపోకలు సాగించే ఈ రోడ్డు కల్వర్టు లకు మరమ్మత్తులకు నోచుకోవడం లేదనే విమర్శలు బహిరంగంగానే వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కల్వర్టు మరమ్మత్తులు చేయించాలని, నూతన కల్వర్టు, బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కర్ల సహదేవ్ తల్లి కక్కర్ల కాంతమ్మ ఇటీవల మరణించడంతో సోమ వారం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ జాటోత్ హమ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, నాయకులు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

### నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి

### మృతుల కుటుంబాలకు పరామర్శ..

నవతెలంగాణ-పెద్దవంగర:

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, ఆపదలో వారికి అన్ని విధాల అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజ కవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగులగాని రజినీకాంత్ తండ్రి వెంకట సోములు (63) ఇటీవల వృద్ధాప్యం తో మతి చెందారు. తన్నీరు మన్విత్ శకుంతల్ (3) నీటి సంపులో పడి మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా ఉంటామని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా కల్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళిగౌడ్, పన్నీరు వేణు, సీతారాం నాయక్, దాసరి శ్రీనివాస్, కలిదండి సుధాకర్, బానోత్ సోమన్న, యూత్ నాయకులు ఆవుల మహేష్, రామ్ చరణ్ తదితరులు ఉన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

### గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి


### ఎస్సై చిర్ర రమేష్ బాబు



నవతెలంగాణ-నెల్లికుదురు

గణేష్ నిమజ్జనం మండ లంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా నిర్వహిం చుకోవాలని నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్ బాబు తెలిపారు. మండలంలోని మునిగల వీడు గ్రామంలో మహా అన్నదానం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునిగలవీడు గ్రామంలోని మరిగడ్డ వారి ఆధ్వర్యంలో నిర్వహి ంచినటువంటి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారిని అభినందించారు. జరగబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. ఈకార్యక్రమంలో రాజుయాదవ్, నల్లన పాపారావు, అచ్చ శ్రీను, వీరాస్వామి, వినోద్ కుమార్, సతీష్ యాదవ్, రస సతీష్, ఉప్పన్న, బీరయ్య, యకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధుల నిమజ్జనం..



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని. పలు గ్రామా లతో పాటు మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహి ంచారు. ఆయా గ్రామా లలో వెలసిన గణనాధులను సమీ పంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలో పాకాలవాగు సమీపంలో ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. చంద్రు గూడెం గూడూర్ గొల్లగూడెం ప్రాంతాలలో వెలిసిన గణనాథులను ఆయా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా ఊరేగింపుతో డప్పు వాయిద్యాల మధ్య పాకాల వాగు సమీపానికి తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. అరవింద పాఠశాల ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గూడూర్ సీఐ బాబురావు, ఎస్సై మురళీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈనిమజ్జన కార్యక్రమంలో ఆయా ఉత్సవ కమిటీ నిర్వాహకులు, బాధ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి సీపీఐ(ఎం)నివాళులు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

భారత కమ్యూనిస్టు ఉద్యమాల దిక్సూచి, వర్గ పోరాటాల సవ్యసాచి అయినా సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి పీడిత ప్రజా పోరాటాలకు సెక్యులర్ భారతవానికి తీరని లోటు అని సీపీఐ(ఎం)కేసముద్రం మండల కమిటీ కార్యదర్శి మొడెం వెంకటేశ్వర్లు కొనియాడారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈసంతాప సభలో మోడెం వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ఏకసంతాగ్రహి స్థితప్రజ్ఞుడు, నిస్వార్థపరుడు అయిన సీతారం ఏచూరి మరణం లోటు పూడ్చలేనిదని, భవిష్యత్ తరాలు వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి ఈ దేశ సమగ్రత, సమైక్యతలు, కాపాడి జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారానే ఏచూరికి ఘనమైన నివాళులు అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ సభలో జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, అల్లుగొండ సావిత్ర, జల్లే జయరాజు, ఉప్పలయ్య ,లక్ష్మయ్య, గంట దామోదర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# ఘనంగా గణేషునికి వీడ్కోలు..



గంగమ్మ ఒడికి చేరిన గణనాధులు

### నిమజ్జనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి

నవతెలంగాణ-మహబూబాబాద్

తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాధులు ఘనంగా గంగమ్మ ఒడికి చేరారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విఘ్నేశ్వర నిమజ్జనం విజయవంతంగా కొనసాగింది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో సుమారు 17 వందల విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్‌రామనాథ్‌కేకన్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం సందర్భంగా మహబూబాబాద్‌లో ఫారెస్ట్ కార్యాలయం సెంటర్‌లో వేదిక ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ పట్టణంలో నిమజ్జనానికి బయలుదేరిన వినాయకుడికి ఫారెస్ట్ ఆఫీస్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నలు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాం చెరువు వద్దకు ఘనంగా ప్రదర్శన నిర్వహించారు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు సోమవారం మధ్యాహ్నం నుంచి వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. వినాయక విగ్రహాలను ట్రాక్టర్లు, డీసీఎంలు, టాటా ఏసీ వాహనాల్లో అలంకరించి భారీ ప్రదర్శనలు నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, మేలతాళాలు, నృత్యాలతో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ నోముల రవీందర్ డీఈ ఉపేందర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, కౌన్సిలర్లు పోతురాజు రాజు, దండెబోయిన వెంకన్న, తాళ్లపల్లి జగన్ భూక్య శ్రీనివాస్, కోడి శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగొద్దు..

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పెద్ద చెరువు వద్ద గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, మున్సిపల్ శాఖ, పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం తొర్రూరు పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. కొబ్బరికాయ కొట్టి



గణేష్ నిమజ్జనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. చిన్న పిల్లలను, మహిళలను చెరువు వద్దకు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, చైర్మన్ రామచంద్రయ్య, సీఐ జగదీష్, ఎస్సై ఉపేందర్, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు నష్టపరిహారం అందించాలి

### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య,

### సీఐటీయూ ఆధ్వర్యంలో..

### నిత్యవసర సరుకుల పంపిణీ..

నవతెలంగాణ- మరిపెడ

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద తీవ్రతకు ముంపుకు గురైన వారికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారాన్ని చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ మండల కన్వీనర్ దుండి వీరన్న ఆధ్వర్యంలో మరిపెడ మండలం ఊల్లేపల్లి గ్రామంలో అంగన్‌వాడీలకు నిత్యవసరాల వస్తువులను సరఫరా చేశారు. ఈసందర్భంగా అలువాల వీరయ్య మాట్లాడుతూ ఈమధ్యకాలంలో వచ్చినటువంటి వర్షాలకు నష్టపోయిన వారిలో అంగన్‌వాడీ టీచర్స్ కూడా ఉన్నారని వారికి సీఐటీయూ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ అభినందనీయమని వీరయ్య పేర్కొన్నారు. మండలంలో నష్టపోయిన రైతులకు, వ్యవసాయ కూలీలకు పేదలకు, కార్మికులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఎకరాకు రూ.50 వేలు చొప్పున ఇండ్లు, ఇతర సామాగ్రి నష్టపోయిన వారికి ఇంటికి రూ.30,000 చొప్పున సహకారం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అట్లాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగా సహకారాన్ని అందించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలో ఉన్న అధికారులు క్షేత్రస్థాయిలో నష్టపోయిన వారందరిని సర్వే చేసి నష్టానికి అనుకూలంగా నష్ట



పరిహారం అందేవిధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, సీఐటీయూ మండల నాయకురాలు భాష్పాంగు పుష్ప, మండల ఉపాధ్యక్షులు బుషిపాక ముత్తయ్య, మండల గౌరవ సలహాదారులు పఠాన్, మక్బుల్‌ఖాన్, పోలేక పోంగు రాజేష్, తదితరులు ఉన్నారు.

# సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులే..



### సాయుధ పోరాట వారోత్సవాలలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల:

వెట్టి చాకిరీ, బానిసత్వం, నిజాం నవాబు నిరంకుశత్వంపై వీరోచితంగా పోరాడి ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలు చేసిన కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట నిజమైన వారసులు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో చింత ఎల్లయ్య అధ్యక్షతన సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ నిజాం సర్కార్ మెడలు వంచాలని బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, ముగ్దుం మొయినుద్దీన్, పుచ్చలపల్లి సుందరయ్య తదితర నాయకులు సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చారన్నారు. ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు గెరిల్లాలు అమరత్వం పొందాయని, 300 గ్రామాలకు నిజాం పాలన నుంచి విముక్తి లభించాయన్నారు. భూస్వాములు, జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వక్రీకరిస్తోందని, హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా పేర్కొంటోందన్నారు.తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఘనత కమ్యూనిస్టులదేనని, భావితరాలకు తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పోరాట పటిమ చరిత్రను అందించే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు కందునూరి కవితా, భూక్య హరి, మండల నాయకులు కె.ఈశ్వర్ లింగం, జి. రాజారావు, విపి వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి, ఎ.వీరాస్వామి, ఎం.నాగమణి, బి.ఉపేందర్‌రెడ్డి, టి.రమా, సిహెచ్.మౌనిక, జవ్వాజీ నరసింహారావుసార్, ఎ.రామకృష్ణ, కె.మహేశ్వర్‌రావు, బి.లోకేశ్వరావు, ఎస్.నాగరాజు, నవీన్, సర్వర్, రాజు, ఎం.వీరన్న తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రాపిడ్ సర్వేలు సమర్థవంతంగా నిర్వహించాలి

### తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీందర్

నవతెలంగాణ- గూడూరు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని. రాపిడ్ సర్వేలు సమర్థవంతంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ ఆదేశించారు. సోమవారం మండలంలోని అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా హెల్త్ డైరెక్టర్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న హెల్త్ డైరెక్టర్ రవీందర్ ఆరోగ్య ఉప కేంద్రంలో కొనసాగుతున్న పీహెచ్‌సీ నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమునా సమస్యలన్నింటినీ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని. వైద్యసేవలు అందించాలంటే మౌలిక వసతులు కరువయ్యాయని, వచ్చే రోగులకు వైద్య సేవలు అందించలేకపోతున్నామని, ప్రతి సమావేశం నిర్వహించాలన్న ఇబ్బందిగా మారిందని డిహెచ్ దృష్టికి తీసుకువెళ్లారు. గత ప్రభుత్వంలో పీఎస్‌సీ భవన





నిర్మాణానికి సంబంధించిన నివేదికలు ఉన్నప్పటికీ నేటికి నిధులు మంజూరు కాకపోవడంతో నేటికీ ఉప కేంద్రంలోనే కొనసాగుతుందని వివరించారు వెంటనే స్పందించిన డీహెచ్ నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. సబ్ సెంటర్ల వివరాలు. విధుల నిర్వహణ తీరు, పీహెచ్‌సీ పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల తీరుపై వివరాలను తెలుసుకున్నారు ఈసందర్భంగా డిహెచ్ రవీందర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే, వైద్య శిబిరాలు నిర్వహించాలని,జాతీయ కార్యక్రమాలు, ఎప్పటికపుడు అప్‌డేట్ చేసుకోవాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ప్రతిఒక్కరూ సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. మొదటిసారిగా వచ్చిన సందర్భంగా వైద్య అధికారి యమునా ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి డిహెచ్ రవీందర్. డీఎంహెచ్‌వో మురళీధర్‌లను శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శివ, డాక్టర్ మురళీ, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డీపీఎంవో లావారం, హెచ్‌ఈఓ లోక్య నాయక్, సూపర్వైజర్ స్టాఫ్,¯ హెల్త్ అసిస్టెంట్స్ ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.





## రైతులను నట్టేటా ముంచిన ఆకేర్ వాగు.. ?

### బాల్ని ధర్మారంలో రైతులకు తీరని నష్టం

నవతెలంగాణ-మరిపెడ

అతివృష్టి, అనావృష్టి రైతులకు శాపంగా మారింది. ఒక్కసారి గంగమ్మ కన్నెర్ర చేసి రైతులపై కక్ష తీర్చుకుంది. ఫలితంగా ఆకేర్ వాగు పరివాహక ప్రాంత రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. ఇది మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్ని ధర్మారం గ్రామ దుస్థితి. బాల్ని ధర్మారం గ్రామంలో 844 జనాభా ఉంది. గత నెల 30న సెప్టెంబరు 1న కురిసిన కుంభ వర్షానికి గ్రామం నీట మునిగింది. దీంతో 37 ఇండ్లు ముంపునకు గురికాగా 14 ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు అధికారిక లెక్కల ద్వారా తెలుస్తుంది. 270 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. 10 ఎకరాల్లో పత్తి పంటలు నీట మునిగి కొట్టుకపోయినట్లు సమాచారం. దీంతోపాటు గొర్రెలు, మేకలు, ఇతర జంతువులు15 వరదల్లో కొట్టుకు పోయినట్లు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 151 కోళ్లు లేకుండా పోయినాయని దళిత మహిళ ఉపేంద్ర తెలిపింది, విద్యుత్ తీగలు తెగి 8 స్తంభాలు విరిగినట్లు పేర్కొన్నారు.

### రూ.2లక్షల పెట్టుబడి పెట్టా

### గట్టికొప్పుల ఉపేందర్‌రెడ్డి, బాధిత రైతు



వరద ముంపుకు గురై నాలుగు ఎకరాల వ్యవసాయం నీట మునిగింది. దీంతో మట్టిదిబ్బలు మిగిలాయి. వరద తీవ్రతతో వ్యవసాయం దెబ్బతినడమే కాకుండా నివాసముంటున్న ఇంటి లోకి వరద నీరు వచ్చింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తెల్లారిందాక గడిపాం. నాకు నాలుగు ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. ఇందులో 2ఎకరాల్లో పొలం వేశాం. 2 ఎకరాలు డ్రిప్పింగ్, కల్టివేట్ వ్యవసాయం చేయగా వరద తాకిడికి మొత్తం కొట్టు కుపోయింది. అంతేగాక నా ట్రాక్టర్ నీటిలో కొట్టుకుపోయింది. కొంత దూరంలో చెట్టుకు తట్టుకొని మిగిలింది. ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీని రైతుకు జరిగిన నష్టాన్ని పూడ్చలేక పోతోంది.

### ఇసుక మేటలు వేసాయి

### మరిపెడ ఏడీఏ వి.విజయ్ చంద్ర

ఆకేరు, పాలేరు పరిహాక ప్రాంతంలో వరద ఉధృతికి ముంపుకు గురైన పంటలకు అందులో పంటలపై ఇసుక మేలు వేసాయి. పంటలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తున్నాం. రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు. మిర్చి పంటలపై మట్టి మేటలు వేసిన పంటలను స్థానిక ఏఈఓలు సర్వే చేశారు. వారందరికీ ప్రభుత్వం నష్టపరిహారం తప్పకుండా అందిస్తుంది. ఇందుకు సమయం పడుతుంది.

## సురక్షితమైన ప్రాంతంలో ఇండ్లు నిర్మించాలి

### బాల్ని ధర్మారం ముంపు బాధితుల డిమాండ్





నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్ని ధర్మారం గ్రామంలో వరద ముంపుకు గురైన దళితులకు సురక్షితమైన ప్రాంతంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని బాధితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గత నెల 31న ఈనెల 1వతేదీన కురిసిన భారీ కుంభ వర్షానికి ఆకేర్ వాగు లోకి వరద తీవ్రత పెరిగి కాలనీ నీట మునిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి సీతారాంతండా పర్యటనకు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలకు ప్రత్యేకమైన ప్రాంతంలో సురక్షితంగా ఉండేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వారిచ్చిన హామీ ప్రకారంగా అధికారులు చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు. వరదలతో ఎద్దు వ్యవసాయం నష్టపోవటమే కాక ఇండ్లు దెబ్బ తిన్నాయని, కుటుంబ అవసరాలకు ఉపయోగపడే వస్తువులు పనికిరాకుండా పోయినట్లు పేర్కొన్నారు. కట్టు బట్టలు తప్ప తమకేమీ మిగలలేదని తెలిపారు. ప్రస్తుతం స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహాయంతో ఇప్పటివరకు నెట్టుకొస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో గొల్ల సూరయ్య, వడ్లకొండ మైసయ్య, బొజ్జ తిరుమల్, ఉపేంద్ర, ఉష, కవిత, స్వప్న, అనసూయ, సుభద్ర, పద్మ, బతుకమ్మ సుగుణ, లక్ష్మి రోషమ్మ, సునీత, యశోద, ఇద్దమ్మ, కాశమ్మ, మానస, సుమలత, వినోద, జ్యోతి, శిరీష, రేణుక, లింగస్వామి, ఐలమ్మ, ఆదిలక్ష్మి, సుజాత, ఇందిరా, బలరాం, మీనాక్షి, మంగతాయారు, తదితరులు ఉన్నారు.

## రూ.72 వేల విలువ నల్లబెల్లం, పటిక స్వాధీనం..

### నిందితులపై కేసు నమోదు



నవతెలంగాణ-నెల్లికుదురు

నల్ల బెల్లం, పటికను ఎంతటి వారైనా అక్రమ వ్యాపారం చేస్తే సహించేది లేదని నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్‌బాబు తెలిపారు. మండలంలోని సంధ్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మ తండాలో 14 బస్తాల నల్ల బెల్లం ఒక బస్తా పటికను సోమవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తండాలలో ఎక్కడ కూడా అక్రమ వ్యాపారం చేస్తే ఎవరినైనా సహించేది లేదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు మండలంలోని సంధ్యతండా పరిధిలోని ధర్మ తండాలో సోదాలు నిర్వహించగా దారం సోత్ కృష్ణ, బానోతు వెంకటేష్‌ల వద్ద 14 బస్తాల నల్ల బెల్లం, ఒక బస్తా పటికను పట్టుకొని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 14 బస్తాల నల్ల బెల్లం ఒక బస్తా పట్టిక రూ.72 వేల విలువ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్ కానిస్టేబుల్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చేయూత నిర్మన్ ఆర్గనైజేషన్ ..

### నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరి పెడ మండలంలోని ముంపు గ్రామా లైన బాల్ని ధర్మారం, సీతారాం తండా, ఊల్లేపల్లి గ్రామాలలో పేద లకు 250 మంది వరద బాధిత కుటుంబాలకు నిర్మన్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఇన్ఫోసిస్ వారి సహకారం అందిస్తూ 16 వస్తువులతో కూడిన రూ.3 వేలు విలువ గల నిత్యవసర సరుకులను సోమవారం బాధితులకు పం పిణీ చేశారు. పేదలకు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న సంస్థ సీఈవో మయూరు పట్నాలకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు జి.మహేష్, పి.వంశీ, పి శివ, గ్రామపంచాయతీ ఉద్యోగులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
మంగళవారం | సెప్టెంబర్ 17, 2024 | www.navatelangana.com

## మృతుని కుటుంబానికి పరామర్శ..

### ఆర్థికసాయం అందించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి

**నవతెలంగాణ-తాడ్వాయి**



మండలంలోని దామెరవాయి గ్రామానికి చెందిన మోరె భిక్షపతి(45) మతిస్థిమితం లేని వ్యక్తి దాడి చంపేశాడు. మృతి చెందిన మోరే భిక్షపతి దహన సంస్కారాలకు ములుగు జిల్లా ఇన్‌ఛార్జ్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసివచ్చి సందర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం అందించారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. అనంతరం వారి అంత్యక్రియల్లో పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మోరే భిక్షపతి చాలా మంచి మనిషి అని, చాలా ఉదార స్వాభావం గల రైతు అని కొనియాడారు. ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు మరెవ్వరికి జరగకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ మండల అధ్యక్షుడు నూశెట్టి రమేష్, మాజీ సర్పంచ్ మేడిశెట్టి నరసింహయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు రతన్, టిఆర్ఎస్ యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, రజాక్ గయాజ్, రామిల్ల పెద లాలయ్య, సాయిరి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్

**నవతెలంగాణ-ములుగు**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జన చైతన్య బస్సు యాత్ర సోమవారం ములుగు పట్టణాన్ని చేరుకొని అంబేద్కర్ సెంటర్‌లో ఉద్యమకారుల చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాటు ఉద్యకారులను పట్టించుకున్న పాపాన పోలేదని అందుకే ఉద్యమకారులు గత ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారని అన్నారు. ఉద్యమకారుల అండతోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 250 గజాల ఇంటి స్థలం తో పాటు పెన్షన్, గుర్తింపు కార్డులు, ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ హామీలు నెరవేర్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 27 హైదరాబాద్ లో ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మురారి భిక్షపతి, మాజీ గ్రంథాలయ చైర్మెన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య , అబ్బా గోపాలరెడ్డి, పత్తి గోపాల్ రెడ్డి, ఒండ్లా సంతోష్, దగ్గు ప్రభాకర్‌రావు, కూరెళ్ళ రామాచారి, ఓదెలు గడ్డమీది భాస్కర్, ఏడుకొండలు, మెట్టు మల్లయ్య, నర్రా భద్రయ్య, ధర్షణాల సంజీవ, వెంకన్న, నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా

**నవతెలంగాణ- ములుగు**



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ.చాంద్ పాషా హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నది మీ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 నెలలు కాకముందే ప్రభుత్వంపై విషం కక్కుతూ విమర్శలు చేయడం సరికాదని, పది సంవత్సరాలు అధికారంలో ఉండి గ్రామపంచాయతీ వసతులు సరిగా పట్టించుకోలేదన్నారు.గ్రామ సర్పంచ్ బాధలు చూడలేదు వారి ఆర్థిక పరిస్థితి చూడకుండా వారికి సకాలంలో బిల్లులు చెల్లించలేని ప్రభుత్వం మీదేనని, మీ ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచ్‌లు ఎంతమందో మీకు తెలుసు అయినా ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకొని ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పథకాలకు సహకరించి ముందుకు వెళ్తే మీకు భవిష్యత్తు ఉంటుందనీ లేదంటే ప్రజలు మీకు ఎలా బుద్ధి చెప్పాలో అలా చెప్తారన్నారు.

## బై.. బై గణేశా...

**నవతెలంగాణ-వాజేడు:**



నవరాత్రులు పూర్తి చేసుకొని భక్తులకు బై.. బై చెబుతూ బొజ్జ గణపయ్య భక్తులకు వీడ్కోలు పలుకుతుండగా, గణపయ్య నిమజ్జనానికి, వాజేడు మండలం పూసురు ముళ్ళేకట్ట బ్రిడ్జి వద్ద వెంకటపురం సీఐ బండారి కుమార్‌నేతృత్వంలో ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

## మేడారం అడవిలో చెట్లు కూలిన ప్రాంతాన్ని సందర్శించిన పీసీసీఎఫ్ కంపా సువర్ణ..



**నవతెలంగాణ -తాడ్వాయి**

గత నెల ఆగస్టు 31న సుడిగాలి, టోర్నోడో తరహాలో భారీ సుడిగాలి వచ్చి లక్షకు పైగా చెట్లు కూలి, ప్రకృతి విధ్వంసం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు కూలిన చెట్ల గురించి పరిశోధన నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పీసీసీఎఫ్ కంపా(సీఏఎంపీఏ) సువర్ణ, ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, మిగతా ఫారెస్ట్ అధికారులతో కలిసివచ్చి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా మేడారంలోని నేలమట్టమైన చెట్ల అటవీ ప్రాంతాన్ని చెట్టు చెట్టుకు తిరిగి పరిశీలించారు. చెట్లు ఎందుకు కూలాయి ? దానికి సంబంధించిన కారణాలు? తదితర అంశాల గురించి ఫారెస్ట్ అధికారులతో చర్చించారు. జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టాలి అనే విషయంలో ఫారెస్ట్ శాఖ అధికారులతో చర్చించారు. అంతు చిక్కని విపత్తుతో భారీ విధ్వంసం ఎలా జరిగిందనే సంఘటనపై పరిశోధనలు నిర్వహించారు. కేవలం రెండు గంటల్లోనే తోర్నాడో రీతిలో పెనుగాలులు విధ్వంసం సృష్టించిన విషయాన్ని ఆమె ఆశ్చర్యం గురయ్యారు. టోర్నాడో తరహా బలమైన గాల్లో వల్లే ఇంత విపత్తు చోటు చేసుకుందని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో కాళేశ్వరం సీసీఎఫ్ ప్రభాకర్, ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఏటూరు నాగారం ఎఫ్డిఓ ఎస్.రమేష్, ఎఫ్ ఆర్ ఓ లు కృష్ణవేణి, బాలరాజు, అబ్దుల్ రెహమాన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత పదవులను అధిరోహించాలి

### డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య

**నవతెలంగాణ - ములుగు**



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, మంచిగా చదువుకొని ఉన్నత పదవులను అధిరోహించి సమాజ శ్రేయస్సుకు దోహదపడాలని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా గల 81 ప్రభుత్వ బాలుర, బాలికల వసతి గృహాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ప్రతి వసతి గృహాలలో వైద్య శిబిరం నిర్వహించే ముందు, బాలుర, బాలికలతో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనను పెంపొందించిన, తరువాతనే ,వైద్య శిబిరాన్ని నిర్వహించి పిల్లలకు చికిత్స చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాలు జారీ చేశారు. దీనిలోని భాగంగా వైద్య శిబిరాల పర్యవేక్షణ కొరకు జిల్లా వ్యాప్తంగా నలుగురిని, జిల్లా ప్రోగ్రాం అధికారులను నియమించారు. మంగపేట మండలానికి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్, వెంకటాపురం, వాజేడు మండలాలకు, డాక్టర్ క్రాంతి కుమార్, తాడ్వాయి మండలానికి డాక్టర్ శ్రీకాంత్, ములుగు, వెంకటాపూర్ మండలాలకు డాక్టర్ రణధీర్, గోవిందరావుపేట మండలానికి డాక్టర్ భవ్యశ్రీ లకు కేటాయించారు. దీనిలోని భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య చల్వాయి లోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డిగ్రీ, ఇంటర్మీడియట్ పిల్లల వసతి గృహాన్ని, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పదవ తరగతి వరకు గల విద్యార్థులకు, గోవిందరావుపేటలో వైద్య క్యాంపులను తనిఖీ చేశారు. తనిఖీల్లోని భాగంగా హాస్టల్ లోని పిల్లలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టే విధానాన్ని, పిల్లల వ్యక్తిగత పరిశుభ్రతను గురించి చెప్పడంతో పాటు, మంచిగా చదువుకొని ఉన్నత పదవులను అధిరోహించి సమాజ శ్రేయస్సుకు దోహదపడాలని పిల్లలకు డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య చెప్పారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 83 క్యాంపులు నిర్వహించారు. అందులో 13927 గాను 5253 పిల్లలను పరీక్షించామని, 311 మందికి జ్వరాలు ఉన్న పిల్లలుగా గుర్తించి వారి కి ఆర్డిటి మలేరియా డెంగ్యూ టెస్టులను చేయడంతో పాటు చికిత్స ను కూడా అందించామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య చెప్పారు.

## విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కాటాపూర్ ప్రభుత్వ గిరిజన బాలుర హాస్టల్‌లో వైద్య శిబిరం

**నవతెలంగాణ -తాడ్వాయి**



మండలంలోని కాటాపూర్ గిరిజన బాలుర హాస్టల్ లో సోమవారం కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్ వైద్య శిబిరం నిర్వహించారు. పలువురు విద్యార్థులకు పరీక్షలు చేసి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు.50 మంది విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించారు. మానిటరింగ్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీకాంత్ సందర్శించి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన మానిటరింగ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ కాటాపూర్, తాడ్వాయి, కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలో హాస్టల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సందర్శించి పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రత పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాల దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ

**నవతెలంగాణ -తాడ్వాయి**

నేడు మంగళవారం ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం తాడ్వాయిలో ఉదయం 8 గంటలకు పతాకావిష్కరణ ఉంటుందని అందరు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి సుమణవాణి తెలిపారు. మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, యూత్ సంఘాలు, వివిధ కార్మిక సంఘాలు, ప్రజలు, మహిళలు, మేధావులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## లక్నవరం నైట్ క్యాంపియన్ సైట్‌ను సందర్శించిన అడవి అధికారులు

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండలంలోని లక్నవరం నైట్ క్యాంపియన్ సైట్ ను సోమవారం సిహెచ్ సువర్ణ ఐఎఫ్ఎస్, పీసీసీఎఫ్ (సిఐఎంపిఏ) తెలంగాణ సందర్శించారు. లక్నవరం నైట్ క్యాంపియన్ సైట్ అభివద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో ప్రభాకర్ సీసీఎఫ్ ఐఎఫ్ఎస్ కాలేశ్వరం జోన్, రాహుల్ కిషన్ జాదవ్ ఐఎఫ్ఎస్ ములుగు జిల్లా, రమేష్ ఎఫ్డిఓ ఎటునాగారం, మాధవి శీతల్ పస్రా ఫారెస్ట్ రేంజ్ అధికారి, వేణుగోపాల్ ఎస్ఎన్ఓ, దీప్లాల్ ఎఫ్‌బిఓలు పాల్గొన్నారు .

## వసతి గృహాల్లో వైద్య శిబిరాలు

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

కలెక్టర్ డీఎంహెచ్‌వోల ఆదేశాల మేరకు మండలంలో ఆల్ గర్ల్స్ హాస్టల్ అండ్ బాయ్స్ హాస్టల్ లో సోమవారం మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీఎంహెచ్‌వో అప్పయ్య వైద్య శిబిరాలను ప్రారంభించి చల్వాయి గోవిందరావుపేట గర్ల్స్ హాస్టల్‌లను విజిట్ చేశారు. విద్యార్థులకు వచ్చే సీజనల్ వ్యాధుల గురించి మలేరియా, చికెన్ గున్యా డెంగ్యూ, టైఫాయిడ్, దగ్గు జలుబు దోమల వల్ల జాగ్రత్తగా ఉండాలని, హాస్టల్ చుట్టూ ప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలని వార్డెన్‌కు చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా డాక్టర్ సునీత ఆయుష్ డాక్టర్ అనూష, ఎంఎల్‌హెచ్ పి.లక్ష్మి, పిహెచ్ఎన్ హెల్త్ అసిస్టెంట్ జంపయ్య, శ్రీనివాస్ కృష్ణయ్య ఏఎన్ఎం, కాలిక రాజక్క, శకుంతల, వార్డెన్స్ శ్రీలత సరిత, ఆశాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | సెప్టెంబర్ 17, 2024 | www.navatelangana.com

## గణపయ్యకు ఘనమైన వీడుకోలు

**నవతెలంగాణ-మంగపేట:**



తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా పూజలు అందుకున్న గణపయ్య కు నవరాత్రులు ముగియడంతో వెళ్లి రావయ్యా గణపయ్య అంటూ నిమజ్జనానికి తరలించారు. నవరాత్రులు ఆయా విఘ్నేశ్వర మండపాలలో కలశం లడ్డు వేలం పాటను నిర్వహించారు. మండల కేంద్రంలోని ముత్యాలమ్మ వీధి గణపయ్య మండపం వద్ద తొలిసారిగా డ్రా పద్ధతిలో నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి ఎస్సై టీవీఆర్ సూరి ముఖ్యఅతిథిగా హాజరై డ్రా తీశారు. డ్రాలో గెలుపొందిన వడ్లకొండ విజయలక్ష్మి సాంబయ్య దంపతులకు లడ్డు ప్రసాదాన్ని ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల నుంచి గణనాధులను నిమజ్జనం కోసం ఏటూరు నాగారం ముల్లకట్ట బ్రిడ్జి వద్దకు తరలించారు. ఎస్సై ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు ఎలాంటి గొడవలు జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

# వరంగల్-ములుగు

## పురవీధుల గుండా గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

### నవరాత్రులు ఘనంగా పూజలు

**నవతెలంగాణ-ములుగు**



ములుగు జిల్లా కేంద్రంలోని గణేష్ మండపాల వద్ద నవరాత్రులు ఘనంగా భక్తులు పూజలు నిర్వ హించారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున నిర్వహించిన గణపతి మండపం వద్ద తోమ్మిది రోజులు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యం గణపతి మండపంలో భజన, సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణపయ్యకు నిమజ్జనం ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు అంగరంగ వైభవంగా నిర్వహిచారు. గణపతికి ఉద్వాసన పూజ అనంతరం మద్దెబోయిన మౌనిక, మానస అనే యువతులు 101 కొబ్బరికాయలు మండపం వద్ద కొట్టారు. కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి తీర్థ ప్రసాదాలను అందించారు. 9వ రోజున గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి చివరి రోజన వివిధ రకాల పిండి వంటలను సమర్పించారు. తీరక్క పండుతో గణపయ్యను అలంకరించారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో గణపతి మండపం వద్ద రక్షకులుగా ఉండడానికి కమిటీ సభ్యులు కంకణదారులు కాగా స్వామి వారి ఉధ్వాసన పూజ అనంతరం కంకణాలను వితరణ కార్యక్రమాన్ని పురోహితులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో పుర వీదుల గూండా భాజా భజంత్రీలతో నృత్యాలు చేస్తూ యువతీ యువకులు గణపయ్యకు ఘణంగా వీడ్కోలు పలుకగా మహిళలు పురవీధుల గుండా కోలాటం నృత్యాలు చేశారు.ఈకార్యక్రమంలో సుభాష్ యూత్ సభ్యులు గాదం కుమార్, యాసం సురేష్, గాదం శశిధర్, యాసం శ్రీజన్, యాసం జశ్వంత్, గాదం దేవేందర్, గణేష్, అరుణ్, రంజిత్, రాజేష్, ధర్మతేజ, చందు, వంశీ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిని చేరిన గణపయ్య

### ప్రశాంతంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

**నవతెలంగాణ-ఏటూరునాగారంఐటీడీఏ**



మండలంలోని గణపతి నిమజ్జనం కన్నులపండువగా జరిగింది. ఆదివారంతో నవ రాత్రులు ముగించుకొని సోమ వారం గణపయ్య గంగమ్మ ఒడిని చేరాడు. పవిత్రమైన గోదావరి నదిలో ముళ్లకట్ట వద్ద ఉత్సవ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిమజ్జనం చేశారు. ప్రత్యేక రథంలో ప్రధమ పూజ్యుడైన గణనాధుని శో భ యాత్ర నిర్వహించారు. గణపతి రథాలు ముందుకు కదులుతుంటే భక్తులు నీళ్లు ఆరబోసి స్వామివారిని స్వాగతం పలికారు. దూప దీప నవైద్యాలను సమర్పించి దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. చిన్నారులు, పెద్దలు నృత్యాలను వేసి అలరించారు. ఏటూరు నాగారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపయ్య విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పోలీస్ శాఖ ములకట్ట వద్ద గోదావరి తీరంలో నిమజ్జనం చేయడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసింది. ముఖ్యంగా ఎఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్‌లు నిమజ్జనంలో ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా ప్రత్యేక చొరవ చూపారు. కాగా గ్రామస్తులు శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ మోడెం రమేష్, బాల్య ప్రసాద్, నాగశివుడు, పెండ్యాల సంతోష్, పోగుల లక్ష్మినారాయణ, రాజు, వినయ్, గడ్డం సతీష్, బూర సునీల్, బూర సురేష్, అలువాల శ్రీనివాస్, నరేష్, చిన్ని, సంతోష్, కోట శ్రీను, నర్సింహులు, గడ్డం మహేష్, చల్లా శ్రీనివాస్, జగన్, బొడ్రాయి కమిటీ కత్తెర, రమేష్, శ్రీను, మహేందర్, వెన్న సతీష్, కుమార్, వెంకన్న, ఆయా ఆలయాల కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు .

# సాయుధ పోరుకు సైరన్ ఊదిన పాలకుర్తి





**నవతెలంగాణ-పాలకుర్తి**

విసునూరు దేశ్ముక్, నిజాం నవాబుల ఆగడాలను ఎదిరించి ఉక్కు పిడికిలి బిగించేందుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరుకు పాలకుర్తి సైరన్ ఊదింది. 1943-45 లో విసునూరు కేంద్రంగా విసునూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి గడిని నిర్మించి పాలన కొనసాగించాడు. 60 గ్రామాలకు అధిపతిగా, 40 వేల ఎకరాలకు భూస్వామిగా ఆధిపత్యాన్ని కొనసాగించి దోపిడీకి, రాచరిక పాలనకు పొడి కట్టాడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న పోరాట యోధులను, తిరుగుబాటుదారులను, ఉద్యమకారులను, ప్రజలను అణచివేసేందుకు విసునూరులోనే తన ఆధీనంలో ఉండేందుకు నిజాం, నవాబుల సహకారంతో పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. పిసునూరు దేశ్మక్ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, నిజాం, నవాబుల ఆగడాలను ఎదిరించేందుకు పాలకుర్తి పల్లెలు నడుం బిగించాయి. పాలకుర్తి మండలం లని ప్రతి గ్రామం నుండి యువకిశోరాలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరుకు సిద్ధపడ్డారు. సాయుధ పోరులో పాల్గొన్న యువ కిశోరాలను విసునూర్ దేశ్ముఖ్ గుండాలు, నిజాం, నవాబులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. భూస్వామ్య వ్యవస్థను కూల్చేందుకు, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాగ సాయుధ పోరాటం ప్రజల్లో ఉత్తేజాన్ని నింపింది. 1944లో జనగామ ప్రాంతంలో పాలకుర్తిలో తొలి ఆంధ్ర మహాసభ జరిగింది. ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా గ్రామాల్లో వాలంటీర్ దళాలు ఏర్పడ్డాయి. 1945-46 లో భువనగిరిలో 11వ ఆంధ్ర మహాసభ జరిగింది. పాలకుర్తిలో తొలి ప్రతిఘటన ఉద్యమం ప్రారంభమైంది. ఆంధ్ర మహాసభ అండదండలతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పంటను కాపాడుకుంది. విసునూరు దేశ్ముఖ్ ఐలమ్మతో పాటు ఐలమ్మ కుటుంబ సభ్యులు, ఆంధ్ర మహాసభ నాయకులపై రెండు కుట్ర కేసులు పెట్టారు. కుట్ర కేసుల్లో ఐలమ్మతో పాటు ఆంధ్ర మహాసభ నాయకులు కోర్టు తీర్పులో విజయం సాధించారు. నల్లగొండ ప్రాంతానికి చెందిన సాయిధ పోరాట నాయకులు చకిలం యాదగిరి కేంద్ర దళ కమాండర్ గా పాలకుర్తి ప్రాంతంలో పనిచేశారు. పాలకుర్తి ప్రాంతంలో జరిగిన తొలి ప్రతిఘటన పోరాటానికి చకిలం యాదగిరి, భీమిరెడ్డి నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, కాచం కష్ణమూర్తి, దేవులపల్లి అమర్, నల్ల నరసింహులు, రాను నాయక్ లాంటి యువకిశోరాలు పాలకుర్తి ప్రాంతంలో పనిచేశారు. 1944లో ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కడవండి, నిర్మల, ధర్మాపురం గ్రామాల్లో ప్రజల తిరుగుబాటుకు బీజం పడింది. తెలంగాణ రైతంగ సాయిధ పోరాట స్ఫూర్తితో నేటికీ ప్రజా ఉద్యమాలు జరుగుతన్నాయి.

### సాయుధ పోరులో పాలకుర్తి పల్లెల యువకిశోరాలు

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ముఖ్, నిజం నవాబుల ఆగడాలకు వ్యతిరేకంగా విరోచితంగా సాగిన తెలంగాణ రైతాగ సాయుధ పోరులో పాలకుర్తి పల్లెల యువ కిశోరాలు పిడికిలి బిగించారు. సాయుధ పోరులో పాల్గొన్న యువ కిశోరాలను విసునూరు దేశ్ముఖ్ గుండాలు అతి కిరాతకంగా, చిత్రహింసలకు గురి చేస్తూ హత్య చేయడంతో పాటు మరికొంతమంది సాయుధ పోరు యువకిశోరాలు అనారోగ్యంతో మతి చెందారు.

మండలంలోని పాలకుర్తి గ్రామానికి చెందిన జీడి సోమ నరసయ్య, జీవంజి సోమయ్య, జీవంజి సత్తయ్య, జీడి బాలయ్య, వీరమనేని రామచంద్రయ్య, చిట్యాల లచ్చయ్య చిట్యాల ఐలమ్మ, చిట్యాల సోమ నరసమ్మ, చిట్యాల నరసయ్య, మామిండ్ల కొమురయ్య, మామిండ్ల ఐలయ్య, అనంతోజు బ్రహ్మయ్య, కమ్మగాని సోమయ్య, సలేంద్ర కొమురయ్య, చేరు సోమనర్సయ్య, జంపాల నరసింహతో పాటు మరి కొంతమంది యువకిశోరాలు సాయుధ పోరాటానికి పిడికిలి బిగించారు. లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన పందిబోయిన కొండయ్య, నూతన కంటి నరసయ్య విసునూరు దేశముకు గుండాల ఆగడాలను ఎదిరించారు, గెరిల్లా దళాల్లో ప్రధాన భూమిక పోషించారు. తొర్రూరు గ్రామానికి చెందిన కొన్నే రామయ్య, కొన్నే పుల్లమ్మ సాయుధ పోరులో పాల్గొన్నారు. పుల్లమ్మ పై విసునూరు దేశ్ముఖ్ గుండాలు అత్యాచారానికి పాల్పడేందుకు యతచడంతో దేశ్ము ఖ్ గుండాల అరాచకాలను ఎదిరిస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అప్పటి కొడకండ్ల మండలం, నేటి పెద్ద వంగర మండలంలోని ఉప్పరగూడెంలో బావిలో దూకి దేశ్ముఖ్ గుండాలకు చిక్కకుండా ప్రాణాలను కాపాడుకుంది. శాతాపురంలో ఇటిక్యాల బక్కయ్యను దేశముఖ్ గుండాలు అతి కిరాతకంగా గోడపై పడుకోబెట్టి హత్య చేశారు. కోతుల బాధలో బొక్క సోమయ్య, గూడూరులో జ్యోతి సంఘం మల్లయ్య, చౌడవరపు విశ్వనాథం, డాక్టర్ చుక్క రామయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు. బమ్మెర గ్రామానికి చెందిన సోమ సోమ నరయ్య, మచ్చ రామయ్య సాయుధ పోరుకు సై అన్నారు. దర్దేపల్లిల ఆకుల పెంటయ్య, కొత్త శ్రీహరి సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. వావిలాల గ్రామానికి చెందిన పొడిశెట్టి సత్తయ్య సాయిధ పోరాటంలో పాల్గొన్న అనంతరం విసునూరు దేశముక్ గుండాలు సష్టించిన అరాచకాలతో స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాలకుర్తి మండలం లని ప్రతి గ్రామానికి ఒక చరిత్ర ఉంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో యువకిశోరాలు విసునూరు దేశముక్కు ఆగడాలను బెదిరిస్తూ గ్రామ గ్రామాన ప్రజల్ని చైతన్యం చేయడంలో ప్రత్యేక భూమిక పోషించారు. యువకిశోరాల అడుగుజాడల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు మరింత ఉదతంగా సాగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బొడ్డు కుమారస్వామికి పూర్వ పీడీఎస్‌యూ నాయకుల పరామర్శ..

**నవతెలంగాణ-ములుగు**



పూర్వ పీడీఎస్‌యూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి రాష్ట్ర నాయకుడు అరుణోదయ కళాకారుడు, రాష్ట్ర అధ్యక్షులు ఖిలావరంగల్‌కు చెందిన (బికె) బొడ్డు కుమారస్వామి అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బికే ను సోమవారం పూర్వ పీడీఎస్‌యూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల భిక్షపతి గౌడ్, పూర్వ పీడీఎస్‌యూ ములుగు జిల్లా నాయకులు ఉమ్మడి జిల్లా నాయకులు పెండెం రాజేందర్, మండల ఉపేందర్ గౌడ్ తదితరులు పరామర్శించారు.

## హెచ్ఐవీ పేషెంట్లను ప్రేమతో ఆదరిద్దాం..

**నవతెలంగాణ-ములుగు**



హెచ్ఐవీ పేషెంట్లను ప్రేమతో ఆదరిద్దాం వారిపై వివక్షత చూపకూడదని వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీం లింక్ వర్కర్ తప్పట్ల కిషన్, సూపర్‌వైజర్ రజనీలు తెలిపారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీం లింక్ వర్కర్ తప్పట్ల కిషన్, సూపర్‌వైజర్ రజనీలు హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం సెప్టెంబర్ 17, 2024





## వినాయకుని నిమజ్జన ఏర్పాట్లను ఓఎస్‌డి పరిశీలన

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువులో వినాయకుని నిమజ్జన ఏర్పాట్లను సోమవారం భూపాలపల్లి ఓఎస్‌డి బోనాల కిషన్, డీఎస్పీ సంపత్ రావు పరిశీలించారు. వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ రేఖ అశోక్ కు ఆదేశాలు జారీ చేశారు.

## రాజేందర్ మరణం తీరనిలోటు : బీజేపీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల బీజేపీ యువనాయకుడు, కార్యకర్త మంథని రాజేందర్ మరణం పార్టీకి తీరని లోటు అని బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఓటీపీ తీసుకుంటున్న సందర్భంగా అక్కడికక్కడే గుండెపోటుతో ఆయన మరణించినట్టు తెలిపారు. సోమవారం రాజేందర్ అంతిమ యాత్రలో ఆయన పాల్గొని పాడే మోశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. బీజేపీ జిల్లా మండల, గ్రామస్థాయి, అన్ని పార్టీల నాయకులు బంధుమిత్రులు గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం,పెడగపల్లి, పెగడపల్లి తండా మీనాజీపేట గ్రామాలలో గణపతి యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు సోమవారం గణపతి మండపాలను బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. వారి వెంట మహాముత్తారం బీజేపీ అధ్యక్షులు పూర్ణచంధర్, బీకేపీ నాయకులు కల్వచర్ల రాజు, శ్రీకాంత్, సంపత్, రాజు, రాజయ్య,బీజేపీ నాయకులు, యూత్ సభ్యులు ఉన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం విజయవంతం చేయాలి

### తహశీల్దార్ రవికుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నేడు మంగళవారం విజయవంతం చేయాలని మండల తహశీల్దార్ రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకలను ఉదయం 10 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొ న్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంటలకు తహసీల్దార్ కార్యాలయానికి హాజరు కావాలని కోరారు.



## చట్ట వ్యతిరేక పనులకు

# స్వస్తి పలకాలి

### న్యాయమూర్తి పంచాక్షరీ వెల్లడి

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరీ ఆటో నగర్ లోని బాలుర పరిశీలక గృహంను సందర్శించారు. అక్కడి బాలలతో మమేకమై ఆయన మాట్లాడుతూ వారిలో మార్పు రావాలని చట్ట వ్యతిరేక పనులకు స్వస్తి చెప్పి సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు. బాలుర పరిశీలక గృహంలో పరిసర ప్రాంతాలను, రిజిస్టర్‌లను, ఆహార సరుకులను, రోజు వారి ఆహార నియమావళిని, సిసి.కెమెరాలను తనిఖీ చేశారు. పరిశీలక గృహంలోని బాలురతో వ్యక్తిగతంగా సంభాషించారు. పరిసరా లను, గదులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. బాలురకు అందిస్తు న్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. బాలుర పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించకూడదని, వారికి నాణ్యమైన మంచి పోషకాలు గల ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. సహా య సహకారాల కోసం బాలురు న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించొచ్చని అన్నారు. అనంతరం న్యా య మూర్తి మామునూర్ లోని ఓపెన్ జైలును ఆకస్మికంగా సందర్శించి ఖైదీలకు కల్పించిన వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. సెంట్రల్ జైలు తొలగించిన తరువాత ఏర్పడిన మాము నూరు ఓపెన్ జైలు పరిస్థితిని ఖైదీల స్థితిగతులు, వారి వసతులపై జైలు పర్యవేక్షణాధికారి కళాసాగర్ జైల్లర్లను అడిగి తెలుసు కున్నారు. ఖైదీలకు అందిస్తున్న న్యాయ సహాయం గురించి రివ్యూ నిర్వహించి, తగు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూవేనైల్ బోర్డు సభ్యులు మేరుగు సుభాష్, హెూమ్ సూపరింటెండెంట్ వి. శ్రీదేవి, డిపిఓలు రమణ మూర్తి, రాధాదేవి, లీగల్ ఎయిడ్ డెఫెన్స్ కౌన్సిల్ రాచర్ల సురేష్ తో పాటు హెూమ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి బలవన్మరణం

నవతెలంగాణ - రాయపర్తి

ఉరి వేసుకొని యువకుడు బలవన్మరణం చెందిన విషాదకర ఘటన రాయపర్తి మండలంలోని కొలను పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నాగండ్ల నాగరాజు(23) హైదరాబాద్ పట్టణంలోని బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్‌లో పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం స్వగ్రామానికి వచ్చాడు. సాయంకాలం వరకు అతడు మిత్రులతో సరదాగా గడిపాడు. అందరూ నిద్రిస్తుండగా సోమవారం తెల్లవారు జామున తన ఇంటి ముందు చీరతో ఉరి పెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి తల్లి, సోదరుడు ఉన్నారు. అతడి అన్న రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## రాజిరెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆబ్బిడి రాజిరెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మతి చెందగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం రాజిరెడ్డి ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,రాష్ట్ర నాయకులు వరద రాజేశ్వర్ రావు, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## పరామర్శ.. ఆర్థికసాయం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ 60వ డివిజన్‌లో ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికురాలు మినుములు సరోజన అనారోగ్యంతో ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్ రెడ్డి, తెలంగాణ బహుజన మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్షుడు వక్కల రాణాసాగర్, జవాన్లు సతిష్, సురేందర్,రాజేంద్ర ప్రసాద్, యాద గిరి, రామా జ్యోతి,రాజ్ కిరణ్, పవన్, ప్రశాంత్, సందిప్, ప్రియాంక తదితరులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మహా నగర పాలక సంస్థ వరంగల్ తరపున దహ న సంస్కార ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కుల బహిష్కరణ చేసిన వారిని శిక్షించాలి

### టీడీకేఎస్ రాష్ట్ర కన్వీనర్ అరూరి కుమార్

నవతెలంగాణ-వరంగల్/కాశీబుగ్గ



గ్రామంలో డప్పులు కొట్టలేదని దళిత కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని,బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం(కేపీపీఎస్) రాష్ట్ర కన్వీనర్ అరూరి కుమార్ డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని గౌతాజిగూడ గ్రామంలో ఒక దళిత కుటుంబం గ్రామంలో డబ్బులు కొట్ట లేదనే నేపం తో పంచాయితీ పెట్టి కుల బహిష్కరణ చేశారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డప్పు కళాకా రులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారిపై అనేక దాడులు,దౌర్జన్యాలు జరుగుతున్నాయని వాపోయారు. డప్పు కళాకారులకు జీవనోపాధి కల్పిస్తూ ఇది కళా నైపుణ్యాలను ప్రదర్శించే కళారూపంగానే పరిగణంలోకి తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. నేటి ఆధునిక యుగంలో సైతం డప్పు కళ కు యువకులు ఆకర్షి తులై విద్యావంతులు సైతం అత్యధిక సంఖ్యలో ఆసక్తిగా పాల్గొంటున్నారని అన్నారు.వారికి తగిన విధంగా శిక్షణలు అవసరం అని, రాష్ట్ర వ్యాప్తంగా డప్పు కొరకు ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన డప్పు కళారూ పాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. కళాకారులందరినీ గుర్తించి గుర్తింపు కార్డులు, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల నుండి తగిన ఆర్థిక సహా యం, ఇండ్లు ఇళ్ల స్థలాలు, ఉద్యోగ, విద్యా అవకాశాలు కల్పించాలని కోరారు.

## కాళేశ్వరం వద్ద నిమజ్జనం దృశ్యమాలిక

మహాదేవపూర్ మండల పరిధి కాళేశ్వరం బ్రిడ్జి వద్ద గోదావరిలో గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. అధికారులు, పోలీసులు బారీబందోబస్తు, పర్యవేక్షణ చేసి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు.

నవతెలంగాణ-మహాదేవపూర్







# నవతెలంగాణ

9

## మహబూబాబాద్

మంగళవారం సెప్టెంబర్ 17, 2024 www.navatelangana.com


## సిద్ధార్థ హైస్కూల్ టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

నవతెలంగాణ-తొర్రూరు



పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు. తాజాగా డివిజన్ కేంద్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రైవేట్ టీచర్ల కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందించారు. బోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, విద్యార్థుల ఉన్నతికి పాడుతున్న సిద్ధార్థ హై స్కూల్ ఉపాధ్యాయులు డీకే రాజు, జె.కల్పనలు బెస్ట్ టీచర్ అవార్డులు అందుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, జిల్లా అధ్యక్షులు ముత్తినేని జయప్రకాష్‌లు పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ పురస్కారాలు తమ బాధ్యతను పెంచాయని, విద్యలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈ పురస్కారాలు దోహదపడతాయని సిద్ధార్థ ఉపాధ్యాయులు డీకే రాజు, కల్పనలు పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని సోమేశ్వరరావు ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అభినందించారు.



## దుర్గమ్మ గుడికి ఎలక్ట్రికల్ సామాగ్రి అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలం తౌర్య తండా గ్రామ పంచాయతీ పరిధి చంద్రుతండా, దుబ్బతండా లోని దుర్గమ్మ గుడికి తండాకు చెందిన హార్టికల్చర్ అధికారి వాంకుడోత్ రమేష్ రూ.6 వేల విలువైన ఎలక్ట్రికల్ సామాగ్రిని అందజేసినట్లు గ్రామానికి చెందిన పీఏసీఎస్ కేసముద్రం డైరెక్టర్ గుగులోత్ రాంజీ నాయక్ తెలిపారు. గ్రామానికి చెందిన దుర్గమ్మ గుడిలో ఎలక్ట్రికల్ సామాగ్రి పూర్తిగా ధ్వంసమై పోయిన విషయాన్ని వాట్సాప్ గ్రూప్‌లో తెలుపగా డెహ్రాడూన్ వేదికగా పనిచేస్తున్న సంకల్పతరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా హార్టికల్చర్ ఆపరేషన్ మేనేజర్‌గా కర్ణాటక లో పనిచేస్తున్న వాంకుడోత్ రమేష్ ముందుకు వచ్చి గుడికి కావలసిన లైట్లు, సర్వీస్ వైర్ అందజేసి గుడి ముందు చెట్లను శుభ్రం చేయడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సేవా భావం కల వాంకుడోత్ రమేష్ తండా లోని పలువురికి ఆదర్శంగా నిలుస్తూ విద్యార్థులకు నోట్ బుక్స్ తదితర విద్యా సామాగ్రిని కూడా గతంలో అందజేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన మాలోతు రాము, వాంకుడోత్ రవి, విజేందర్, రవీందర్, లాలు తదితరులు రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
### మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూరు

మంగళపల్లి యాకమ్మ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ జడ్పీటీసీ, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం తొర్రూర్ మున్సిపాలిటీ లోని 6వ వార్డుకు చెందిన మంగళపల్లి కృష్ణమూర్తి (మాజీ వార్డ్ మెంబర్) వెంకన్న (లైన్ ఇన్స్‌స్పెక్టర్) మహేందర్‌ల తల్లి మంగళపల్లి యాకమ్మ(90) అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాయిశెట్టి రామస్వామి, ఉపేందర్ , మంగళపల్లి శంకర్, స్వామి , పల్ల వెంకన్న , కుంటాకొమ్ము భిక్షపతి, గార మల్లయ్య మంగళపల్లి నాగరాజు, గూడెల్లి దయాకర్, చిలుక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని రేన్యతండాకు చెందిన భూక్య మోహన్ కు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు రూ.60,000 వేల విలువగల చెక్కును భానోత్ రూప్ సింగ్ ఓటాయి వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అధికార ప్రతినిధి ఎన్రోలర్ కన్వీనర్, ధారావత్ నరసింహ, మాజీ సర్పంచ్, ఈసం స్వామి, మాజీ సర్పంచ్, దారం భూపాల్, కె.దాసు ప్రసాద్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు సుఖశాంతులు కలగాలి
### మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



నవతెలంగాణ -మరిపెడ

ప్రజలకు సుఖ సంతోషాలతో వర్ధిల్లే విధంగా చూడాలని విఘ్నేశ్వరున్ని కోరినట్టు మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ అన్నారు. సోమవారం తానంచర్ల గ్రామంలో గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తానంచర్ల గ్రామ పంచాయతీ పరిదిలో ముఖేష్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రెడ్యానాయక్ హాజరుకాగా ఆయన వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయాల మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్, జిల్లా నాయకులు అచ్యుత్ రావు, మాజీ ఎంపీపీ వెంకన్న, మాజీ జడ్పీటీసీ మాణిక్యం, మాజీ సర్పంచ్ శ్వేతా ముఖేష్, పేపర్ శ్రీను, సీత వెంకన్న, సీత భద్రయ్య, అంజి, తదితరులు ఉన్నారు.

## ఆకేరు వాగుపై లైట్ల ఏర్పాటు
### ప్రత్యేకాధికారి జినుగు మరియన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని వివిధ గ్రామాలలో గణపతుల నిమజ్జన ఏర్పాట్లను చేసినట్లు మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న, డీఎల్ పిఓ పుల్లారావు, తహసీల్దార్‌కోడి చింతల రాజు, ఎస్సై చిర్ర రమేష్ బాబు, ఎంపీడీవో బాలరాజు, స్థానిక వైద్యాధికారి నందనాదేవిలు తెలిపారు. మండల కేంద్రంలోని బ్రాహ్మణ కొత్తపల్లి నెల్లికుదురు మధ్యలో ఉన్న ఆఖరి వాగులో నిమజ్జనం ఏర్పాట్లను సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి అయా గ్రామాల దగ్గరలో ఉన్నటువంటి చెరువులలో వాగులలో నిమజ్జనం చేసి ఏర్పాట్లను చేసామన్నారు గ్రామాలలో నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా ఉండేందుకే ఈ ప్రత్యేకమైన ఈ లైట్లు ఏర్పాట్లు చేశామన్నారు. ఆకేరు వాగు చుట్టూ సుమారు ఎక్కువ గ్రామాల నుండి వచ్చి నిమజ్జనం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారన్నారు. దానిలో భాగంగానే నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాత్రిపూట ఉండవద్దని ఉద్దేశంతో లైటింగ్ వైద్య సిబ్బందితో ఏర్పాట్లు ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక చవితి ముగింపు ఉత్సవాలు



నవతెలంగాణ- తొర్రూరు

వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజును పురస్కరించుకొని 108 రకాల ప్రసాదాలు ఏర్పాటు చేశారు. అసోసియేషన్ మహిళా సభ్యులు ఉత్సాహంతో పాల్గొని తీరొక్క ప్రసాదలు స్వామి వారికీ సమర్పించారు. స్వామి వారికీ ఎంతో ఇష్టమైన ఉండ్రాళ్ళు, కుడుములు, దద్దోజనం లడ్డు తో పాటు 108 వెరైటీ ప్రసాదాలను స్వామి వారికీ ప్రతి సంవత్సరం సమర్పించి స్వామి వారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తామని అసోసియేషన్ అధ్యక్షులు కంధకట్ల సోమశేఖర్ అన్నారు. అదే విధంగా హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను అనుసరించి నిమజ్జనం కార్యక్రమంలో అసోసియేషన్ మహిళల చేత కోలాటం, దండియా, ఆటపాటలతో అమ్మ వారి వేశాధారణ గెటప్‌లతో ప్రశాంతమైన వాతావరణంతో గణపతి స్వామి వారిని ఊరేగింపు కార్యక్రమం జరిపి నిమజ్జనం చేస్తామని ప్రధాన కార్యదర్శి పద్మం యాదగిరి అన్నారు. ఈకార్యక్రమంలో కోశాధికారి బిజ్జలా సోమయ్య, గౌరవ అధ్యక్షులు రేగూరి నర్సయ్య, అసోసియేషన్ సభ్యులు వనంమోహన్, చిదర మహేష్, కూరపాటి శ్రీనాథ్, అడెపు స్వామి, కూరపాటి సోమయ్య, జంగిలి రామ్మూర్తి, పుప్పాల రవీందర్, జంగిరి కొమరయ్య, గుమ్మడి రాజు, యాకయ్య, శ్రావణ్ కుమార్, కూరపాటి జగన్, చల్వాది హనుమంతు తాటికొండ రాజగోపాల్, చర్వాతే శ్రీనివాస్, తాటికొండ సతీష్, రచ్చ కుమార్ అసోసియేషన్ మహిళా సభ్యులు సులోచన, అనురాధ, రాజేశ్వరి, ఉమా, పద్మ భవాని, సంధ్య పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం..

నవతెలంగాణ - మరిపెడ

గణేష్ ఉత్సవాలు ముగింపు సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను ముగించుకొని సోమవారం నిమజ్జనం చేశారు. మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్, మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామిలు ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణంలోని వారి కేంద్రాల నుండి తరలివస్తున్న గణేష్ విగ్రహాలను మాకుల చెరువులో నిమజ్జనం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీ ఓ నరసింహరావు, తహసిల్దార్ డి.సైదులు, డాక్టర్ గుగులోతు రవి నాయక్, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ బాదావత్ హతీరాంనాయక్, మేనేజర్ సంపత్, మున్సిపల్ వార్డు ఆఫీసర్ల అధ్యక్షులు గుర్రాల రాములు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## నిమజ్జనంలో యువత తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



గణపతి నవరాత్రి ఉత్సాహాల్లో పాల్గొన్న ఎస్సై

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని జేఎల్ఎస్ వైసీ యూత్ క్లబ్ అధ్యక్షులు మల్లెల రణధీంఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజ ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడ ఎస్సై కుశ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వాదం పొందారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమంలో యువత తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలను చెరువు వద్దకు తీసుకువెళ్లరాదని, ఊరేగింపు సమయంలో డిజె సౌండ్ లు పెట్టరాదని, యూత్ క్లబ్ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో విగ్రహ దాత కుందారపు సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ హలావత్ సాలుకి సురేష్, మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, గ్రామ పెద్దమనిషి కంగల సూరయ్య. వజ్ర రాహుల్. వేంపల్లి కృష్ణ, కంగాల నాగేశ్వరావు. అమర్, సిరిగిరి సురేష్. ఎండీ ఇమ్రాన్, కంగాల శేఖర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

### విజేతలకు బహుమతుల ప్రధానం..

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలోని వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజును పురస్కరించుకొని సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి అసోసియేషన్ అధ్యక్షులు కంధకట్ల సోమశేఖర్ అధ్యక్షత వహించగా తొర్రూరు సీఐ కె.జగదీష్, ఎస్సై జి.ఉపేందర్‌లు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. మానసిక ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు పట్టు కొమ్మలు అని సిఐ జగదీశ్ అన్నారు. పిల్లల యొక్క నృత్య ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని ఇలాంటి కార్యక్రమలు మరెన్నో జరపాలని, వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్‌ను కోరారు. పిల్లలు సెల్‌ఫోన్, టీవీలకు బానిసలవుతున్న క్రమంలో ఇలాంటి కార్యక్రమాలు వారిలో చైతన్యం నింపుతాయాని ఎస్సై ఉపేందర్ అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలకు బుదారపు శ్రీనివాస్, పినాకపాని, కపాకర్ రాజు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా గ్రూప్ డాన్స్ విభాగం లో మొదటి బాహుమతి రూ.5016 శ్రీ నాట్యవేద కళాక్షేత్రం వారికీ, ద్వితియ బహుమతి రూ.3016 పీఎస్‌ఆర్ స్కూల్ విద్యార్థులకు. సోలో డాన్స్ మొదటి బహుమతి రూ.2016 .శివనందినికి, ద్వితీయ బహుమతి రూ.1516 తాత్వికకు, పాటల పోటీలలో మొదటి బహుమతి రూ.1016 రూ. కోట లావణ్య, ద్వితియ బహుమతి 516 రూ.గణేష్ లకు రావడం జరిగిందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పద్మం యాదగిరి, కోశాధికారి బీజ్జలా సోమయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, గౌరవ అధ్యక్షులు రేగురి నర్సయ్య, అసోసియేషన్ సభ్యులు వనం మోహన్, చిదర మహేష్, కూరపాటి శ్రీనాథ్, అడపు స్వామి, కూరపాటి సోమయ్య, జంగిలి రామ్మూర్తి, పుప్పాల రవీందర్, జంగిరి కొమరయ్య, గుమ్మడి రాజు, యాకయ్య, శ్రావణ్ కుమార్, కూరపాటి జగన్, కొండ్లె ఉమేష్, ఎనగందుల మురళి, చల్వాది హనుమంతు, తాటికొండ రాజగోపాల్, చర్వాతే శ్రీనివాస్, తాటికొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ కాషాయ శక్తులకు తగిన బుద్ధి చెప్పాలి



తెలంగాణ వార్షికోత్సవ సభలో
సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

విలీనమని విద్రోహం వక్రీకరిస్తూ తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటాన్ని మసి పూసి మారేడు కాయ చేస్తున్న బిజెపి కాషాయ శక్తులకు తగిన బుద్ధి చెప్పాలని, కమ్యూనిస్టుల రైతాంగ సాయుధ పోరాటం అమరుల వీరోచిత త్యాగాలతోనే హైదరాబాద్ స్టేట్ భారత్ లో విలీనమైందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. సీపీఐ మరిపెడ మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవ నారోత్సవ సమావేశం సోమవారం మండల కేంద్రంలో నిర్వహించగా ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భూస్వామ్య శక్తుల దోపిడీ దొరల ఆగడాలు, రజాకార్ల దాడుల, నిజాం నిరంకుశ పాలనపై రావి నారాయణరెడ్డి, ముగ్ధం మొయినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డిల పిలుపుమేరకు కమ్యూనిస్టుల నాయకత్వంలో మహోన్నతమైన ఉద్యమాన్ని సాగించి 3000 మంది ప్రాణాలను బలిపెట్టి 10 లక్షల ఎకరాల భూమిని పంచి వేలాది గ్రామాలను విముక్తి చేసి, రజాకార్ల పాశవిక దాడులకు ఎదురొడ్డి పోరాడిన ఘన చరిత్ర కలిగి, నిజాం తోక ముడిచేలా, గత్యంతరం లేక ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడానికి అంగీకరించేటట్టు చేసిన మహోన్నతమైన ఘట్టాన్ని, మసిపూసి మారేడు కాయలు చేసే విధంగా రెండు మతాల మధ్య పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ శక్తులకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి, దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ షేక్ బందగి సోయబుల్లాఖాన్ లాంటి వీరులకు స్మారక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకష్ణ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్ రాసాల వీరేందర్ అక్కినపల్లి రాములు తొట్ల లింగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## హిందు ముస్లింలు కలిసి దొరల దోపిడిపై తిరగబడ్డారు
### సీపీఐ(ఎంఎల్ )మాస్‌లైన్ ప్రజాపంథ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

1948నుండి 1951 వరకు సాగిన మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం హిందూ, ముస్లిం మతాల మధ్య తగాదా కాదని రెండు మతాలవారు కలిసి దొరల దోపిడీపై తిరగబడ్డారని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. నెల్లికుదురు మండలం మేచరాజుపల్లిలో సెప్టెంబర్ 13 నుంచి 18 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విజయాలను వివరించే కరపత్రం సోమవారం ఆవిష్కరించి కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి దాని అనుబంధ హిందుత్వ శక్తులు నైజాం రాజు చెర నుండి తెలంగాణ ప్రాంతం విముక్తి సెప్టెంబర్ 17న జరిగిందని, కొండంత అబద్ధపు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దన్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రత్యేక సంస్థానాన్ని భారత యూనియన్ లో కలపటానికి కమ్యూనిస్ట్ లకు వ్యతిరేకంగా పెద్ద కుట్ర జరిగిందన్నారు. తెలంగాణలో మట్టి మనుషులైన పేదలు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సాగిస్తున్న సాయుధ పోరాటం దేశ విముక్తి వైపు పోకుండా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడానికి పటేల్ సైన్యాలు, రజాకార్లు దొరలు కమ్యూనిస్టులను ఊచకోత కోశారన్నారు. 3000 గ్రామాలలో స్వపరిపాలన సాగిస్తూ దొరల వద్ద నుండి పది లక్షల ఎకరాలను పేదలు పంచుకోగా సెప్టెంబర్ 17న ఆభూములు మళ్లీ దొరలపాలైనాయన్నారు. ఇది తెలంగాణ ప్రాంత ప్రజలకు విద్రోహం కాక విముక్తి ఎలా అవుతుందని వీరన్న ప్రశ్నించారు. భారతదేశంలో నేడు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వ విధానాలతో కలిసి ఉన్న మతాల మధ్య, ప్రాంతాల మధ్య కొత్త చిచ్చు రేపుతున్నారన్నారు. తమ పాలన వైఫల్యాలను తెప్పించుకోవడానికి, కప్పిపుచ్చుకోవటానికి ప్రజలను విభజించి హిందూ ముస్లిం కొట్లాటాలను సష్టిస్తున్న మోడీ సర్కార్ కుట్రలను అర్థం చేసుకోవాలని వీరన్న అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు జాప్యం చేస్తూ కనీసం ఆరు గ్యారంటీల అమలు కూడా సమర్ధవంతంగా చేయడంలో విఫలమైందని విమర్శించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మతాలకతీతంగా అన్ని కులాలు అన్ని ప్రాంతాల వారు ఒక్కటిగా స్త్రీ పురుషులనే తేడా లేకుండా సాగిన గొప్ప పోరాటంలో 4,000 మంది ఈ ప్రాంత విముక్తి కోసం తమ అమూల్యమైన రక్తాన్ని దారపోశారని కొనియాడారు. వారి ఆశయాలను సాధించడానికి తెలంగాణ యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంల్ మాస్‌లైన్ నెల్లికుదురు, నరసింహులపేట సంయుక్త మండలాల కార్యదర్శి జక్కుల యాకయ్యతో పాటు కేశవులు వెంకన్న , రవి సైదులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంతరాయం లేని విద్యుత్తు అందించడమే లక్ష్యం
### తహసీల్దార్, గ్రామ ప్రత్యేక అధికారి కోడి చింతల రాజు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో అంతరాయం లేని విద్యుత్‌ను ప్రజలకు అందించడమే లక్ష్యమని ఆగ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ కోడి చింతల రాజు అన్నారు. బ్రాహ్మణ కొత్తపల్లిలో ఇటీవల లైటింగ్ లోడు 25 కేవీ కాలిపోయి కరెంటు లేక ప్రజలు ఆవాడలో ఉన్నారని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో విద్యుత్తు స్తంభాల విద్యుత్తు వైర్ల కింద ఉన్నటువంటి ముళ్ళపొదలను, పిచ్చి చెట్లను తొలగించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కార మార్గంగా ముందుకు సాగుదామన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసి ఉండి ముందుకు రావాలని గ్రామ అభివృద్ధికి కషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వెంకటేష్, విద్యుత్ అధికారులు ప్రవీణ్, యాకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో మహా అన్నదానం

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

కోదండరామలయం గణపతి లాడ్డు లక్కీడ్రా లో గెలుపొందిన తాళ్ళ రంజిత్ మండల కేంద్రం లోని కోమాట్లగూడెం కోదండరామాలయంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా వినూత్నంగా ఆలయ చెర్మెన్ సైప సురేష్ లడ్డు లక్కీడ్రాను రూ.101ఏర్పాటు చేయగా వివిధ గ్రామాలనుంచి డ్రాలో 300 మంది భక్తులు పాల్గొనగా ఈ లక్కీడ్రాను గణపతి మండపం సమీపంలో సోమవారం అందరి సమక్షంలో గంగారాం ఎస్సై రవికుమార్ చేతులమీదుగా డ్రా తీయగా అదే గ్రామానికి చెందిన తాళ్ల రంజిత్ 26 నెంబర్ గెలుపొందారు. గెలుపొందిన విజేత దంపతులను గంగారాం ఎస్సై రవికుమార్ సన్మానించగా, పూజారి శివ తివారి , సునారి వెంక్కన్నలు, నవరాత్రులు పూజలందుకున్న లడ్డును దంపతులకు ప్రత్యేక పూజలు చేసి లడ్డును అందజేశారు.

### లడ్డు డ్రా నగదును పేదలకు అందజేసిన కోదండరామాలయ సేవా కమిటీ

లడ్డు లక్కీ డ్రా లో వచ్చిన రూ.30 వేలనగదును ఆలయ చైర్మన్ సైప సురేష్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముగ్గురి ఇండ్లు కుప్పకులగా సారయ్యకు రూ.10 వేలు, భిక్షంకు రూ.5వేలు, బలక్కకు రూ.5వేలు, ఇటీవల కాలంలో డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన కొత్తగూడ మండలం గాంధీనగర్‌కు చెందిన నిరుపేద కుటుంబం మల్లెల విజయ్ కుమార్ కుటుంబానికి రూ.10వేలు ఆర్థికంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జడి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్, ప్రతాపాన్నిశీకాంత్, సైప రవి, రాంచందర్, గోగ్గేలా లక్ష్మయ్య, పల్లే సురేష్, దుర్గం వెంక్కన్న, సమ్మయ్య, వేణు, సంతోష్, గిరగాని రవి, పవన్‌కల్యాణ్, గ్రామ పెద్దలు కోదండరామలయం కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

